# దేశాంతర సంస్కారములు (నిమిషములలో)

| | | | | | |
|---|---|---|---|---|---|
| అమరావతి | - 6 | గూడూరు | - 9 | బాసర | - 15 |
| అన్నవరం | + 2 | చెన్నై | - 6 | బళ్ళారి | - 19 |
| అత్తిలి | - 2 | ఢిల్లీ | - 19 | మధిర | - 6 |
| అనంతపురం | - 17 | ద్వారక (గుజరాత్)-52 | | మైసూరు | - 21 |
| ఆదిలాబాద్ | - 13 | తుని | + 2 | మహబూబ్‌నగర్ | - 16 |
| ఆదోని | - 18 | తిరుపతి | - 9 | ముంబాయి | - 36 |
| ఆగ్రా | - 16 | తెనాలి | - 4 | మక్తల్ | - 18 |
| ఇచ్ఛాపురం | + 11 | నాసిక్ | - 32 | (శ్రీక్షేత్రవల్లభాపురం) | |
| ఉజ్జయనీ | - 24 | నంధ్యాల | - 13 | మహాబలేశ్వరం | - 32 |
| ఏలూరు | - 3 | నరసరావుపేట - 7 | | మెదక్ | - 14 |
| ఒంగోలు | - 7 | నందిగామ | - 6 | మచిలీపట్నం | - 2 |
| కడప | - 12 | నాగపూర్ | - 26 | రాజంపేట | - 10 |
| కర్నూలు | - 15 | నిజామాబాద్ | - 15 | రామేశ్వరం | - 10 |
| కలకత్తా | + 25 | నిర్మల్ | - 14 | రాయచూర్ | - 19 |
| కొల్లూరు | - 4 | నెల్లూరు | - 7 | విజయవాడ | - 5 |
| కొత్తగూడెం | - 4 | నాందేడ్ | - 27 | విశాఖపట్నం | + 5 |
| కాణిపాకం | - 12 | నల్గొండ | - 10 | విజయనగరం | + 7 |
| కావలి | - 7 | నూజివీడు | - 4 | వరంగల్ | - 9 |
| ఖమ్మం | - 6 | పులివెందుల | - 14 | వారణాసి | + 5 |
| కరీంనగర్ | - 10 | పూరి | + 15 | శ్రీరంగం | - 12 |
| కాంచీపురం | - 8 | పూనె | - 32 | శ్రీశైలం | - 12 |
| గన్నవరం | - 4 | ప్రొద్దుటూరు | - 13 | శ్రీకాకుళం | + 8 |
| గంగావతి | - 22 | భద్రాచలం | - 3 | శృంగేరి | - 26 |
| గయ | + 12 | భీమడోలు | - 2 | సత్తుపల్లి | - 4 |
| గుంటూరు | - 5 | భీమవరం | - 1 | హంపి | - 21 |
| గుంతకల్లు | - 17 | భువనేశ్వర్ | + 15 | హైదరాబాద్ | - 13 |
| గుడివాడ | - 3 | బెంగుళూరు | - 17 | హోస్పేట | - 21 |
| గుల్బర్గా | - 20 | బనగానపల్లి | - 14 | హిందూపురం | - 17 |

**సూచన:** శుభలగ్నములకు సూర్యోదయ సూర్యాస్తమయములకు గుర్తు చిహ్నమునకు వ్యతిరేకముగా మరియు తిథి నక్షత్ర యోగకరణ వర్జ్యములకు గుర్తు చిహ్నము ప్రకారము సంస్కరించవలెను.

# భార్గవ సిద్ధాన్తోక్త శుభఘుడియలు

సూర్యోదయం నుండి 24 ని॥లు చొప్పున ఫలితములు చూచుకొనవలెను. దీనికి తిథి నక్షత్రములు చూడకుండగనే దీనిని అనుసరించుట శ్రేయోదాయకము. మరల సాయంత్రం, సాయంత్రం నుంచి మరల సూర్యోదయం వరకు ఈ ఫలితములు పునరావృతమవుతాయి.

| గం.ని | గం.ని | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|---|
| 6-00 | 6-24 | క్షేమం | కార్యనాశం | ధనలాభం | నష్టం | ధనలాభం | మనోభీష్టం | అతిభయం |
| 6-24 | 6-48 | ధనలాభం | కార్యసిద్ధి | జయం | వివాదం | క్షేమం | అనారోగ్యం | సుఖము |
| 6-48 | 7-12 | కలహం | వస్తులాభం | నష్టము | శుభవార్త | శతృవృద్ధి | జయం | మనస్తాపం |
| 7-12 | 7-36 | శతృవృద్ధి | ధనలాభం | శస్త్రభయం | కార్యసిద్ధి | జయం | శుభం | మిత్రలాభం |
| 7-36 | 8-00 | చోరభయం | భూలాభం | ఉద్యోగం | ఉద్యోగం | సర్వసిద్ధి | కలహం | కార్యసిద్ధి |
| 8-00 | 8-24 | భయం | దుఃఖం | మిత్రత్వం | మనస్తాపం | మనస్తాపం | కార్యసిద్ధి | వాహనసౌఖ్యం |
| 8-24 | 8-48 | శుభం | కార్యసిద్ధి | అలంకారం | శుభం | ఇష్టసిద్ధి | రోగం | కార్యసిద్ధి |
| 8-48 | 9-12 | జయం | శుభఫలం | దుఃఖం | విషప్రదం | జయప్రదం | ధైర్యం | సన్మానం |
| 9-12 | 9-36 | సుఖం | జయం | జ్వరం | ధనలాభం | వివాదం | కార్యనాశం | కార్యనాశం |
| 9-36 | 10-00 | సన్మానం | వాహనలాభం | మహాభయం | జయప్రదం | జయప్రదం | ధాన్యలాభం | ప్రాణహాని |
| 10-00 | 10-24 | శుభం | ఇష్టసిద్ధి | శుభం | కార్యసిద్ధి | కృషిలాభం | జయప్రదం | అలంకారం |
| 10-24 | 10-48 | ఆరోగ్యం | రాజదర్శనం | హాని | ధనలాభం | శతృనాశం | వస్తులాభం | కలహం |
| 10-48 | 11-12 | ఆయుర్వృద్ధి | శతృపీడ | భయం | మిత్రసుఖం | ధనలాభం | క్షేమకరం | భయం |
| 11-12 | 11-36 | ఇష్టసిద్ధి | అరిష్టం | ప్రాణాంతకం | రాజపూజ్యం | శుభం | జయప్రదం | జయప్రదం |
| 11-36 | 12-00 | దుఃఖం | శతృనాశం | అగ్నిభయం | జయప్రదం | వివాదం | శస్త్రభయం | మిత్రలాభం |
| 12-00 | 12-24 | జయం | సంతోషం | రోగపీడా | వస్త్రలాభం | కార్యనష్టం | సుఖం | ధనలాభం |
| 12-24 | 12-48 | కార్యనాశం | ధనలాభం | పుత్రలాభం | ఫలసిద్ధి | రోగపీడ | ఫలనాశం | ఇష్టసిద్ధి |
| 12-48 | 1-12 | కార్యసిద్ధి | కార్యసిద్ధి | శుభం | క్షేమం | జయసిద్ధి | క్షేమం | జననష్టం |
| 1-12 | 1-36 | అనుకూలత | ఆరోగ్యం | మహాభయం | జయప్రదం | బంధనం | భయం | కార్యసిద్ధి |
| 1-36 | 2-00 | కలహం | అమృతం | సన్మానం | కలహం | హాని | దుఃఖం | ఉద్యోగం |
| 2-00 | 2-24 | ధననష్టం | అభీష్టసిద్ధి | కార్యనాశం | ఇష్టసిద్ధి | వివాదం | భూలాభం | జ్ఞానవృద్ధి |
| 2-24 | 2-48 | జ్వరం | కార్యనాశం | యుద్ధము | పుత్రలాభం | సుఖం | మిత్రలాభం | శుభం |
| 2-48 | 3-12 | మిత్రలాభం | శుభప్రదం | అపజయం | ఉద్యోగం | రాజదర్శనం | హాని | ధననష్టం |
| 3-12 | 3-36 | శతృవృద్ధి | ఆశ్చర్యప్రదం | జయప్రదం | విజయం | దుఃఖం | దుఃఖం | రోగభయం |
| 3-36 | 4-00 | స్థానచలనం | ధనలాభం | ధననష్టం | ఇష్టసిద్ధి | శతృవృద్ధి | మానహాని | ఆరోగ్యం |
| 4-00 | 4-24 | అనారోగ్యం | జయం | శుభం | కృషిలాభం | శుభప్రదం | జ్వరం | మహాభయం |
| 4-24 | 4-48 | స్త్రీభోగం | కార్యనాశం | విజయం | క్షేమం | జయం | బంధనం | ధనలాభం |
| 4-48 | 5-12 | జయం | సన్మానం | కార్యానుకూలం | పరాక్రమం | వివాదం | సౌఖ్యం | రాజపూజ్యం |
| 5-12 | 5-36 | నష్టం | కార్యసిద్ధి | జయప్రదం | బంధుదర్శం | జ్వరం | నష్టం | యాత్రాలాభు |
| 5-36 | 6-00 | ధాన్యలాభం | రోగపీడ | శుభప్రదం | వాహనకష్టం | విద్యావృద్ధి | శుభప్రదం | ఇష్టసిద్ధి |

# శ్రీ క్రోధినామ సంవత్సర మాసాధిపతులు

| తెలుగు మాసం | మాసారంభ నక్షత్రం | తేదీ | అశ్విని మఖ మూల | భరణి పుబ్బ పూర్వాషాఢ | కృత్తిక ఉత్తర ఉ.షా | రోహిణి హస్త శ్రవణం | మృగశిర చిత్ర ధనిష్ఠ | ఆర్ద్ర స్వాతి శతభిషం | పునర్వసు విశాఖ పూ.భా | పుష్యమి అనూరాధ ఉ.భా | ఆశ్రేష జ్యేష్ఠ రేవతి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చైత్రము | రేవతి | 9.4.2024 | కుజుడు | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు |
| వైశాఖము | భరణి | 9.5.2024 | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు |
| జ్యేష్ఠము | రోహిణి | 7.6.2024 | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు |
| ఆషాఢము | ఆర్ద్ర | 6.7.2024 | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు | శని |
| శ్రావణం | ఆశ్రేష | 5.8.2024 | కుజుడు | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు |
| భాద్రపదము | పుబ్బ | 4.9.2024 | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు |
| ఆశ్వయుజం | హస్త | 3.10.2024 | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు |
| కార్తికము | స్వాతి | 2.11.2024 | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు | శని |
| మార్గశిరము | అనూరాధ | 2.12.2024 | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు | కుజుడు |
| పుష్యము | పూర్వాషాఢ | 31.12.2024 | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు |
| మాఘము | శ్రవణం | 30.1.2025 | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు | శని | చంద్రుడు | కేతువు |
| ఫాల్గుణము | పూర్వాభాద్ర | 28.2.2025 | శని | చంద్రుడు | కేతువు | గురుడు | రాహువు | బుధుడు | సూర్యుడు | కుజుడు | శుక్రుడు |

## దినాధిపతులు - తారాబల చక్రము

**జన్మ లేక నామ నక్షత్రమును బట్టి ప్రతి దినము వచ్చు నిత్య నక్షత్రములను బట్టి దిగువ నక్షత్రాధిపతిని చూచుకొనవలెను**

| జన్మ నక్షత్రము ↓ | | నిత్య నక్షత్రము → | అశ్విని మఖ మూల | భరణి పుబ్బ పూర్వాషా | కృత్తిక ఉత్తర ఉ.షా | రోహిణి హస్త శ్రవణం | మృగశిర చిత్ర ధనిష్ఠ | ఆర్ద్ర స్వాతి శతభిషం | పునర్వసు విశాఖ పూ.భా | పుష్యమి అనూరాధ ఉ.భా | ఆశ్రేష జ్యేష్ఠ రేవతి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్విని | మఖ | మూల | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 |
| భరణి | పుబ్బ | పూర్వాషాఢ | కేతువు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 |
| కృత్తిక | ఉత్తర | ఉత్తరాషాఢ | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 |
| రోహిణి | హస్త | శ్రవణం | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 |
| మృగ | చిత్త | ధనిష్ట | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 |
| ఆర్ద్ర | స్వాతి | శతభిషం | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 |
| పునర్వసు | విశాఖ | పూర్వాభాద్ర | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 |
| పుష్యమి | అనూ | ఉత్తరాభాద్ర | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 |
| ఆశ్రేష | జ్యేష్ఠ | రేవతి | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 |

**తారాబలం :** 1. జన్మతార 2. సంపత్తార 3. విపత్తార, 4. క్షేమతార, 5. ప్రత్యక్తార 6. సాధన తార, 7. నైధన తార, 8. మిత్ర తార, 9. పరమమిత్ర తార, ఈ తొమ్మిదింటిలో 1, 3, 5, 7 మంచివి కావు. 2, 4, 6, 8, 9 మంచివి.

**చంద్రబలం :** శుక్ల పక్షములో చంద్రుడు మీ జన్మరాశికి 2-5-9 స్థానాలలోను, కృష్ణపక్షంలో 4-8-12 స్థానాలలోనూ, ఉభయ పక్షములలో 1-3-6-7-10-11 రాశుల ందున్న చంద్రుడు - చంద్రబలమునకు మంచిది.

## దినాధిపతులు, మాసాధిపతుల ఫలం

**రవి** తలకు సంబంధించిన అనారోగ్యం, మనోచికాకులు, త్రిప్పుట, చంచల బుద్ధి, అధికారవర్గంతో కలహం, అకాల భోజనం, కోపం, శౌర్యం, మనస్సు చింత, దుర్వార్త శ్రవణం. కార్యనాశం

**చంద్రుడు** రాజదర్శనం, మంచి వస్త్రధారణ, దేవబ్రాహ్మణభక్తి, స్త్రీ లాభం, పుత్రలాభం, శుభవార్త శ్రవణం, విష్ణు భక్తి, మిత్రదర్శనం, సుఖభోజనం, చల్లని పదార్థములు భుజించుట కల్గును.

**కుజుడు** బంధుదర్శనం, విద్యాలాభం, బోధనవలన జీవనము, రాజవర్గం ద్వారా శుభవార్తలు కల్గును.

**బుధుడు:** జ్ఞానసిద్ధి, బుద్ధి కుశలత మంత్రం, జ్యోతిశ్శాస్త్రం ప్రసంగం కల్గును.

**గురుడు** వేదవిద్యా ప్రసంగం దేవబ్రాహ్మణభక్తి, మానసోత్సాహం, మంచి వస్త్రదారణ, సుఖభోజనం, కార్యసిద్ధియు కల్గును.

**శుక్రుడు** తాంబూల చర్వణం, బంగారు ఆభరణములు, వస్త్రముల ద్వారా స్త్రీలవలన లాభం, రాజుద్వారా లాభము, సుఖ సౌఖ్యములు, సుఖభోజనం, మిత్రలాభం కల్గును.

**శని:** కార్య వినాశము, అతి నిద్ర, మనోవ్యథ, మందబుద్ధి కలహము, కష్టం, మనోవ్యథ కల్గును.

**రాహువు** మ్లేచ్ఛ జనములవలన భయం, ఋణ బాధలు, శత్రు బాధ, భోజనమందు అరుచి, దుష్టబుద్ధి, దురాచారం, పాముల దర్శనం కల్గును.

**కేతువు** సేవకులు కోపగించుట, మస్తిష్కక్లేశం, స్వజనులతో వైరం, పౌరుషభాషణ, ప్రయాణం, రాజభయం కల్గును.

## నవ వస్త్రాభరణ, ఛత్రాది ధారణమునకు

చిత్ర శ్రవణం హస్త, మృగశిర, అశ్విని, శతభిషం, రోహిణి, అనూరాధ, ఉత్తరఫల్గుణీ నక్షత్రములు బుధ గురు, శుక్రవారములు, విదియ, తదియ, పంచమి, షష్ఠి, సప్తమి, దశమి, ఏకాదశీ, త్రయోదశీ, శుక్ల చతుర్దశీ పూర్ణిమ, బ. పాడ్యమి, వృషభ, మిథున, కన్యా, తుల, ధనుర్మీన లగ్నములు శుభప్రదములు.

## లోహాది పాత్రలయందు భోజనం చేయుటకు

చిత్ర, ఉ.ఫ, మృగశిర, పున పుష్యమి, అనూరాధ, హస్త, అశ్విని, రోహిణి శుభవార శుభ తిథులయందు క్రొత్త కంచు పాత్రలో భుజింప వలెను. స్వాతి, చిత్ర, రేవతి, రోహిణి, మృగశిర, ఆర్ద్రా పున పుష్యమి నక్షత్రములు శుభ తిథులు శుభవారము లందు వెండి పాత్రలో భుజింపవలెను. కృత్తిక, జ్యేష్ఠ, మూల, విశాఖ నక్షత్రములు శుభతిథులు, శుభ వారముల యందు పంచలోహ పాత్రలను వాడుటకు మంచిది. ఉత్తరా త్రయం, రోహిణి నక్షత్రములు శుభ తిథి వారములయందు క్రొత్త సువర్ణపాత్రలయందు భుజింపవలెను.

## క్రొత్త పొయ్యి వేయుటకు

విశాఖ, కృత్తిక, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి, జ్యేష్ఠ, నక్షత్రములయందు శని, కుజ, భాను వారముల యందు, 3, 5, 7, 10, 13, 15 తిథులయందు శుభలగ్నముల యందు పొయ్యిలు కొత్తగా కట్టవలెను. కర్కాటక లగ్నం పనికిరాదు.

## మౌఢ్యమందు చేయతగని కార్యములు

గురు శుక్రులలో ఎవరైనను అస్తంగతము దగుచుండగా బావి, కొలను, చెరువు త్రవ్వుట, యాగము, గమనము, క్షురకర్మ, దేవతా ప్రతిష్ఠ, వివాహోపనయనములు, విద్యారంభము, నూతన గృహారంభము, కర్ణవేధ, మహాదానములు, వనములు స్థాపించుట, పుణ్య తీర్థములు సేవించుట, నూతన మంత్రానుష్ఠానము చేయుట, పట్టాభిషేకములు మొదలైన సమస్త శుభకర్మములు చేయుట వర్జింపవలయును. వివాహాది శుభకార్యములు క్షయమాసాధిక మాసములయందు కూడా చేయుగూడదు.

## మౌఢ్యమందు చేయతగిన కార్యములు

ఆశ్లేషా జ్యేష్ఠా మూలాది గండ నక్షత్రముల శాంతులకును, రోగసంబంధమైన జపహోమాది శాంతులకును, గ్రహశాంతికిని, అభిషేకము, సమస్త వ్రతములు, ఉత్పాత దోషములు మొదలగు వాని శాంతులకును ప్రయుక్తములగు పుంసవనాది కార్యములకును గురు శుక్రమౌఢ్యములు దోషములు కానేరవు.

## కర్తరియందు చేయతగని కార్యములు

కర్తరియందు చెట్లు నఱకుట, నారతీయుట, కృష్యారంభము చేయుట, విత్తనములు వేయుట, భూమిని త్రవ్వుట, క్రొత్త గ్రామమును కట్టుట, గృహమును కట్టుట, క్షౌరము చేసికొనుట, తోటలు వేయుట, చెరువులు, బావులు త్రవ్వుట, క్రొత్త బండి నెక్కుట ఇట్టి కార్యములు చేయుగూడదు.

## కర్తరియందు చేయతగిన కార్యములు

"మౌజీబంధే వివాహే చ ప్రవేశే యజ్ఞకర్మణి! భరణీ కృత్తికా చైవ న దోషో మంటపాదిషు"

తా॥ కర్తరియందు ఉపనయనము, వివాహము, ప్రవేశము, యజ్ఞము, మంటపాదులు గట్టుట ఇట్టి కార్యములు చేయవచ్చును అని కొందరి అభిప్రాయము.

## జన్మనక్షత్రమందు చేయతగిన కార్యములు

నిషేకము, యాగము, చౌలము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము, అక్షరాభ్యాసము ఇట్టి కార్యములు చేయవచ్చును.

## జన్మనక్షత్రమందు చేయతగని కార్యములు

పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాదానము, శ్రార్ధము, క్షౌరము, ఔషధసేవ, ప్రయాణము, వివాహము ఇవి చేయగూడదు, మరియు స్త్రీలకు వివాహవిషయమందు జన్మనక్షత్రము శ్రేష్ఠమని గ్రంథాంతరమందు చెప్పియుండుటవలన పురుషులకు మాత్రమే ఈ వివాహ నిషేధము తెలియదగినది.

## వివాహానంతరము చేయతగని కార్యములు

కుటుంబమునందొకరికి వివాహము జరిగిన ఆరు మాసములలోగా చెవులు కుట్టుట, ఉపనయనము, తీర్థయాత్ర, వ్రతములు, ఉద్యాపనము మొదలైన కార్యములు పనికిరావు. సంవత్సర అయన భేదములున్నచో పనికి వచ్చునని కొందరి మతము.

# నామ నక్షత్ర రాశి గణనాడి పొంతనలు

| నామ్యాద్యక్షరములు | నక్షత్రం | వాదము | రాశులు | రాశ్యాధిపతులు | గణము | జంతువులు | నాడి | దీశే |
|---|---|---|---|---|---|---|---|---|
| చూ చే చో ల | అశ్వని | 4 | మేషం | కుజ | దేవ | గుఱ్ఱం | ఆది | పాద |
| లీ లూ లే లో | భరణి | 4 | మేషం | కుజ | మనుష్య | ఏనుగు | మధ్య | కటి |
| ఆ ఈ ఊ ఏ | కృత్తిక | 1 3 | మేషం-వృషభం | కుజ-శుక్ర | రాక్షస | మేక | అంత్య | ఉదర |
| ఓ వా వీ వో | రోహిణి | 4 | వృషభం | శుక్ర | మనుష్య | పాము | అంత్య | కంఠ |
| వే వో కా కి | మృగశిర | 2 2 | వృషభం | శుక్ర | మనుష్య | పాము | అంత్య | శిరస్సు |
| కూ ఖం జ ఛ | ఆర్ద్ర | 4 | మిథునం | బుధ | మనుష్య | కుక్క | ఆది | కంఠ |
| కే కో హా హీ | పునర్వసు | 3 1 | మిథునం-కర్కాటకం | బుధ-చంద్ర | దేవ | పిల్లి | ఆది | ఉదర |
| హూ హే హో డా | పుష్యమి | 4 | కర్కాటకం | చంద్ర | దేవ | మేక | మధ్య | కటి |
| డి డూ డే డో | ఆశ్లేష | 4 | కర్కాటకం | చంద్ర | రాక్షస | పిల్లి | అంత్య | పాద |
| మా మీ మూ మే | మఖ | 4 | సింహం | రవి | రాక్షస | ఎలుక | అంత్య | పాద |
| మో టా టీ టూ | పుబ్బ | 4 | సింహం | రవి | మనుష్య | ఎలుక | మధ్య | కటి |
| టే టో పా పీ | ఉత్తర | 1 3 | సింహం-కన్య | రవి-బుధ | మనుష్య | గోవు | ఆది | ఉదర |
| పూ ష ణ ఠా | హస్త | 4 | కన్య | బుధ | దేవ | దున్న | ఆది | కంఠ |
| పే పో రా రీ | చిత్త | 2 2 | కన్య-తుల | బుధ-శుక్ర | రాక్షస | పులి | మధ్య | ఉదర |
| రూ రే రో త | స్వాతి | 4 | తుల | శుక్ర | దేవ | దున్న | అంత్య | కంఠ |
| తి తూ తే తో | విశాఖ | 3 1 | తుల-వృశ్చికం | శుక్ర-కుజ | రాక్షస | పులి | అంత్య | ఉదర |
| నా నీ నూ నే | అనూరాధ | 4 | వృశ్చికం | కుజ | దేవ | లేడి | మధ్య | కటి |
| నో యా యీ యూ | జ్యేష్ఠ | 4 | వృశ్చికం | కుజ | రాక్షస | లేడి | ఆది | పాద |
| యే యో బా బీ | మూల | 4 | ధనుస్సు | గురు | రాక్షస | కుక్క | ఆది | పాద |
| బూ ధా భా ఢా | పూర్వాషాఢ | 4 | ధనుస్సు | గురు | మనుష్య | కోతి | ఆది | పాద |
| బే బో జా జీ | ఉత్తరాషాఢ | 1 3 | ధనుస్సు-మకరం | గురు-శని | మనుష్య | ముంగిస | అంత్య | ఉదర |
| జూ జే జో ఖా | శ్రవణం | 4 | మకరం | శని | దేవ | కోతి | అంత్య | కంఠ |
| గా గీ గూ గే | ధనిష్ఠ | 2 2 | మకరం-కుంభం | శని-శని | రాక్షస | సింహం | మధ్య | శిరస్సు |
| గో సా సీ సూ | శతభిష | 4 | కుంభం | శని | రాక్షస | గుఱ్ఱం | ఆది | కంఠ |
| సే సో దా దీ | పూర్వాభాద్ర | 3 1 | కుంభం-మీనం | శని-గురు | మనుష్య | సింహం | ఆది | ఉదర |
| దు శ్యం ఝా థా | ఉత్తరాభాద్ర | 4 | మీనం | గురు | మనుష్య | గోవు | మధ్య | పాద |
| దే దో చా చీ | రేవతి | 4 | మీనం | గురు | దేవ | ఏనుగు | అంత్య | కటి |

కృష్ణ-మృగశిర 3 హృష్ణ-స్వాతి 1 శ్రీధర్ణ-చిత్త 4 క్షేత్రపాల-హస్త 2 జ్ఞాన-ఆర్ద్ర 3 భీమ-మూల 3 భైరవ-పూర్వాషాఢ 3 బ్రహ్మ-చిత్త 3-4 ద్రోణ-స్వాతి 1 ప్రభాకర-చిత్త 3-4 ప్రహ్లాద-చిత్త 3-4 ప్రాణ-ఉత్తర 3 ద్రౌపది-స్వాతి 3 ఇవి నామనక్షత్రములు. **షరా:** ఈ వధూవరుల పొంతనలు జన్మనక్షత్రముల ననుసరించి చూచుట యుక్తముగా భావించవలెను. జన్మనక్షత్రములు లభించనప్పుడు నామనక్షత్రములను ఉపయోగించవచ్చును. 30 సంవత్సరములకు పైన నామనక్షత్రములు ఫలదాయకములు. అవి శాస్త్రములు చెప్పుచున్నవి గాన వధూవరులనుగూర్చి జన్మనక్షత్రములే పూర్ణఫలములిచ్చునవి. నామనక్షత్రములైనను మానవుల అదృష్టానుసారముగా నామములేర్పడి అందువలన నక్షత్రము లేర్పడుచున్నవి. గాని వేరు కాదు. అది విచారించి పెద్దలు ఆ నామనక్షత్రములకు ఉపయోగము చెప్పిరి.

**విరోధ జంతువులు :** గుర్రం - దున్నపోతులు, ఆవు - పులి, ఏనుగు-సింహం, కోతి-మేక, లేడి-కుక్క, పిల్లి-ఎలుకలు. పాము-ముంగిస

## సందేహాత్మక నామములకు - నక్షత్ర వివరణ

కృష్ణ-మృగశిర 3 హృష్ణ-స్వాతి 1 శ్రీధర్ణ-చిత్త 4 క్షేత్రపాల-హస్త 2 జ్ఞాన-ఆర్ద్ర 3 భీమ-మూల 3 భైరవ-పూర్వాషాఢ 3 బ్రహ్మ-చిత్త 3 ద్రోణ-స్వాతి 1 ప్రహ్లాద-చిత్త 3 ప్రాణ-ఉత్తర 3 ద్రౌపది-స్వాతి 3 చ్యవన, చ్యుతి - జ్యేష్ఠ 2 పాదం, కొందరు (రేవతి)గా పరిగణించుచున్నారు. లౌకిక - అశ్విని -4, ఐంద్ర-కృత్తిక, కూష్మాండ - ఆర్ద్ర, ఔత్తాన- రోహిణి, కైంకర్య- పునర్వసు, క్రందన-క్రీడ, క్రూర, క్రౌంచ-చిత్తా నక్షత్రములు, క్లేశ, గ్లాని శబ్దములకు - అశ్విని, జ్యేశ, జ్యేష్ఠ - శబ్దములకు జ్యేష్ఠా నక్షత్రములు రికాణా - హస్త, తేర్యము- స్వాతి, తృణ-కృత్తిక (స్వాతి), త్యజన, త్రయంబక (జ్యేష్ఠ), దృష్టి -కృత్తిక, దైవజ్ఞ -పూర్వాభాద్ర, దోష-రేవతి, ద్యుష, ద్యధి, ద్విజద్రాక్ష (పూర్వాభాద్ర), ద్వేషి, ధైర్య, ధృవ, ధ్వజ -పూర్వాషాఢ, నృపతి-కృత్తిక, నౌకరి, న్యూబ్జ - అనూరాధ, పృథ - కృత్తిక, పౌరోహిత, ప్రౌఢ, పైడి - ఉత్తర, ప్రేష్య -చిత్ర, ప్రభాకర - చిత్రా-3 తులారాశి, ప్రహ్లాద-అశ్విని, శంకర, శాస్త్రి - ఉత్తరాభాద్ర.

## అనధ్యయనదినాని

శ్లో|| ప్రతిపత్పూర్ణిమాచైవ చతుర్దశ్యష్టమీతథా। అనధ్యాయాస్సోపపద్నా యుగమన్వాదయస్తథా||

అని జ్యోతిర్నిబంధానుసారంగా పాడ్యమి, పూర్ణిమ, అమావాస్య, చతుర్దశీ, అష్టమీలు సోపపదములు, యుగాదులు, మన్వాదులు, దక్షణోత్తరాయణ పుణ్యదినములు వేదాధ్యయనము నకు నిషిద్ధములు.

## రోగ నక్షత్ర దిన సంఖ్య

శ్లో|| అశ్విని కృత్తికామూలే జ్వరార్తౌ నవవాసర్ణా। రోహిణ్యాముత్తరాభాద్రే పునర్వస్వోచపుష్యభే||
ఉఫాయాం వాసరాస్సప్త మఘాయాంవింశతి స్తథా। శతభేభరణీచిత్రా హరౌ చైకాదశస్మృతాః||
ధనిష్ఠాయాంవిశాఖాయాం హస్తభేపక్ష ఏవచ। మాసంమృగోత్తరాషాఢేకృద్రాదంత్యానురాధయోః||
పీడాంభుక్త్వాది నైరుక్తె స్సుఖీస్యాత్తదనంతరమ్||

తా|| అశ్విని-కృత్తిక-మూల యానక్షత్రములయందు జ్వరము కలిగిన తొమ్మిది దినములకును, రోహిణి-ఉ.భా-పునర్వసు-పుష్యమి-ఉ.ఫ- నక్షత్రములయందైన 7 దినములకును, మఘయందైన 20 దినములకును, శతభిషం-భరణి-చిత్త-శ్రవణములందైన 11 దినములకును, ధనిష్ఠ-విశాఖ- హస్త నక్షత్రములైన 15 దినములకును, మృగశిర-ఉ.షా. నక్షత్రములైన 30 దినములకును విడచును. రేవతి-అనూరాధ నక్షత్రములయందు అతికష్టము మీద నివర్తించునని తాత్పర్యము.

## జలరాసులు

శ్లో|| మత్స్య కుళిరే మకరే బహూదకం కుంభే వృషేచార్ధ జల ప్రమాణం
అళ్యాంచ తౌళ్యాం మిధునౌక పాదం శేషేతు రాశౌ జలనాశనంచ||

తా|| మీనము, కర్కాటకము, మకరము - పూర్ణ జలరాసులు, వృషభము, కుంభము - అర్ధ జలరాసులు, తులా, వృశ్చిక, మిధునరాసులు - పాద జలరాసులు మిగిలిన రాసులు నిర్జలములు.

**అధోముఖ నక్షత్రములు:** మూల, ఆశ్లేష, విశాఖ, కృత్తిక ఫలం : కూపారంభమునకు ప్రశస్తము

**ఊర్ధ్వముఖ నక్షత్రము:** ఆర్ద్ర, పుష్యమి, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరా త్రయం, రోహిణి
ఫలం : వృక్ష స్థాపనాదులకు శుభప్రదము

**తిర్యఙ్ముఖ నక్షత్రములు:** హస్త, స్వాతి, పునర్వసు, (జ్యేష్ఠ), అశ్విని, మృగశిర, రేవతి, చిత్త, అనూరాధలు గృహారంభాదులకు ప్రశస్థము

**చర నక్షత్రములు:** స్వాతి, పునర్వసు, శ్రవణం, ధనిష్ఠ శతభిషం
ఫలం : యాత్రాదులకు, గృహారంభాదులకు ప్రశస్తము.

## గ్రహపీడా దోషపరిహారములు

**శ్లో|| పాలనాద్గురువర్యాణాం దేవబ్రాహ్మణవందనాత్। వేదాది శ్రవణాద్వాపి సాధూనామపిభాషణాత్।**
**మనశ్శుద్ధేర్జపాద్దానా ద్ధోమాదధ్వర దర్శనాత్। నోకుర్వంతి గ్రహాపీడాం దుష్టస్థానస్థితాఅపి||**

తా|| గురువులను, పెద్దలను సేవించుట వలనను, దేవబ్రాహ్మణులకు నమస్కరించుట వల్లను వేదశాస్త్ర పురాణశ్రవణాదులవల్లను; సజ్జన సహవాస సంభాషణాదికము వల్లను, మనోనిర్మలమువలనను, జపము వలనను, దానమువలనను, హోమమువలనను, యజ్ఞాదికమును చూచుటవలనను, గ్రహములు దుష్టస్థానములనందున్న దోషములు పరిహారమగును.

## మంత్రోపదేశ కాలనిర్ణయః

శ్లో||మధుమాసే భవేత్సౌఖ్యం మాధవేధనసంగ్రహః। మరణంభవతి జ్యేష్ఠే చాషాఢే బంధునాశనం||
సర్వవృద్ధిశ్శ్రావణేతు భవేద్భాద్రపదేక్షయం। ఇష్టసిద్ధిశ్చాశ్వయుజే కార్తికేజ్ఞానసంభవః||
శుభంభవేన్మార్గశీర్షే పౌషేజ్ఞానవినాశనం। మాఘేమేధావివృద్ధిస్స్యా త్ఫాల్గుణేసర్వసంపదః||
మలమాసేభ వేద్దుఖం లుప్తమాసేవిపద్భవేత్। తస్మాన్నిషేధమాసేతు మంత్రంప్రాజ్ఞోనచారభేత్||
ద్వితీయాచ తృతీయాచ పంచమీసప్తమీశుభా। దశమీచోభయేశుక్ల త్రయోదశ్యాంశుభంభవేత్||
సౌమ్యవారాస్సుఫలద్గా క్రూరావిఫలదాభవేత్। మంత్రాణాంచోపదేశార్థ మేవంమునిభిరీరితం||
బ్రాహ్మీందుతిష్య శ్రవణాశ్చాద్యంతం చోత్తరాత్రయం। హస్తాత్రయ మనూరాధా శతతారాప్రశస్యతే||

తా|| చైత్ర వైశాఖ శ్రావణాశ్వయుజ కార్తీక మార్గశీర్ష మాఘ ఫాల్గుణమాసములును, ఉభయ పక్షముల ద్వితీయా, తృతీయా, పంచమీ, సప్తమీ, దశమీ తిథులును, శుక్ల త్రయోదశియును, సోమ బుధ గురు శుక్రవారములును, రోహిణి, మృగశిర, పుష్యమి, శ్రవణ, అశ్విని, రేవతి, ఉత్తర ఫల్గుణి ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర హస్త చిత్త స్వాతి అనూరాధ శతభిషము అను నక్షత్రములును మంత్రోపదేశమునకు ప్రశవస్తములు జ్యేష్ఠాషాఢ భాద్రపద పౌషాధికమాస లుప్తమాసములును, రవి మంగళ శనివారములును గూడవు.

## జనన ప్రకరణమ్

అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, ఆర్ద్ర, పుష్య, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, పూర్వాభాధ్ర, రేవతులు శాంతి నక్షత్రములు. ఇందు అశ్విని 1 పా। తండ్రికినీ, భరణి 4 పా। శిశువునకూ, కృత్తిక 4 పా। తల్లికినీ, రోహిణీ 1,2,3,4 పాదములు మేనమామకు, తండ్రికినీ, ఆర్ద్ర 4. తల్లికినీ, పుష్యమి 2,3 పగలు తండ్రికినీ, రాత్రి తల్లికినీ, ఆశ్లేష 2 శిశువునకు, 3 తల్లికి, 4 తండ్రికి, మఘ 1,2 పాదములు తండ్రికి, పుబ్బ 4 తల్లికి, ఉత్తర 1 పగలు తండ్రికి, రాత్రి తల్లికి మరియు పుత్రికయైన తల్లికిని, హస్త 3 పుత్రుడైన తండ్రికీ, పుత్రికయైన తల్లికినీ, చిత్త 1 తల్లికినీ, 2 పాదములు తండ్రికినీ, విశాఖ 4 తల్లికినీ, జ్యేష్ఠ 1 తల్లికి, 2 సోదరులకూ, 3 శిశువునకు, 4 తండ్రికి, మూల 1 తండ్రికీ, 2 తల్లికి, 3 ధనమునకు, పూర్వాషాఢ 3 తండ్రికి, పుర్వాభాధ్ర 4 శిశువునకు, రేవతి 4 తండ్రికీ దోషప్రదమైనవి. మరియు వర్జ్యము, గ్రహణము, అమావాస్యల యందును తల్లిదండ్రుల, సోదరుల నక్షత్రమున జన్మించిననూ నాళ వేష్టము (పేగు మెడలో వేసుకొని పుట్టుట) యమళ (కవల) జననము నందు యథావిధిగా శాంతి జరుపుకొనవలెను. పై పళ్ళు ముందుగా వచ్చిన మేనమామకు దోషము గావున శాంతి జరుపుకొనలెను.

### నామకరణ విషయమై స్త్రీ - పురుష మాసనామములు

| నెలలు | పురుష | స్త్రీ | నెలలు | పురుష | స్త్రీ |
|---|---|---|---|---|---|
| చైత్రము | కృష్ణ | భూదేవి | ఆశ్వయుజం | ఉపేంద్ర | చంద్రావతి |
| వైశాఖము | అనంత | కళ్యాణి | కార్తీకము | యజ్ఞపురుష | లక్ష్మి |
| జ్యేష్ఠము | అచ్యుత | సత్యభామ | మార్గశిరము | వాసుదేవ | వాగ్దేవి |
| ఆషాఢము | చక్రి | పుణ్యవతి | పుష్యమాసము | హరి | పద్మావతి |
| శ్రావణము | వైకుంఠ | రూపిణి | మాఘమాసము | గోవింద | శ్రీదేవి |
| భాద్రపదము | జనార్ధన | ఇందుమతి | ఫాల్గుణము | పుండరీకాక్ష | సావిత్రి |

### ప్రయాణమునకు వార శూలలు

**తూర్పునకు :** శని, సోమ వారములు, పాడ్యమి, నవమి, జ్యేష్ఠ, ధనిష్ఠ, తులా, కుంభ లగ్నములు.
**దక్షిణమునకు:** గురువారము, 5, 13, తిథులు, శ్రవణ, అశ్విని, మీన, వృశ్చిక లగ్నములు.
**పశ్చిమమునకు:** ఆది, శుక్రవారములు, 6, 14 తిథులు, పుష్యమి, రోహిణి, ధనుస్సు, సింహ లగ్నములు.
**ఉత్తరమునకు :** బుధ, మంగళవారములు, 2, 10 తిథులు హస్త, పూర్వాభాద్ర, వృషభ, కన్యా లగ్నములు. ఈ ప్రకారముగా ఆయా దిక్కులకు చెప్పబడిన తిథి వార, నక్షత్ర, లగ్న శూలలను విడచి తక్కిన వానియందు ప్రయాణము చేయవచ్చును.

### ప్రయాణ విషయమై మంచి వారములు

**తూర్పునకు :** మంగళవారము, **దక్షిణమునకు :** సోమ, శనివారములు
**పశ్చిమమునకు :** బుధ, గురు వారములు
**ఉత్తరమునకు :** రవి, శుక్ర వారములయందు ప్రయాణము చేసిన జయము కలుగును.

## శ్రీరామ చక్రము (ప్రశ్న)

| | | | |
|---|---|---|---|
| 9 | 16 | 5 | 4 |
| 7 | 2 | 11 | 15 |
| 12 | 13 | 8 | 1 |
| 6 | 3 | 10 | 15 |

1 స్థాననాశో భవేద్రామా
2 త్సీతాయా దుఃఖసంభవః
3 లక్ష్మణా కార్యసిద్ధిస్స్యా
4 త్తద్దైవస్యాద్విభీషణాత్
5 మరణం కుంభకర్ణేన
6 రావణేన కులక్షయః
7 అంగదేన ధ్రువం రాజ్యం
8 సుగ్రీవా ద్బంధుదర్శనం
9 కల్యాణం స్యాదింద్రసుతాత్
10 దీర్ఘాయుష్యంతు జాంబవాన్
11 హర్షోదర్కం చాంజనేయా
12 త్త్కైకేయ్యాః కార్యనాశనం
13 కౌసల్యయా కార్యసిద్ధిః
14 శూర్పణఖ్యా మహాభయం
15 భరతా త్సఫలం కార్యం
16 గుహేన ప్రీతిసంభవః

**సూచన:** శ్రీరామ చక్రమును ఒక బాలునిచే తాకించిన సంఖ్య ఫలమును బట్టి ప్రశ్న ఫలము సిద్ధించును.

ప్రశ్నార్థి అయిన వారు మనసున శ్రీరామ చంద్రుని తలచుకొని తూర్పు ఉత్తర ముఖముగా ప్రశ్న చక్రమును చూస్తూ ఆ గడులను తాకవలెను. తత్ఫలితానుసారముగా ప్రశ్న ఫలములను స్వీకరించగలరు.

### బల్లి పడుట, తొండ ప్రాకుట వలన ఫలితములు

శిరస్సున కలహం, ముఖమున బంధు దర్శనం, భూమధ్య రాజానుగ్రహం,పై పెదవిన ధనవ్యయం, క్రింది పెదవిన ధనలాభం, కనుబమ్మలయందు కలహం, ముక్కున రోగం, కుడిచెవి ఆయుర్వృద్ధి, ఎడమచెవిన వర్తకలాభము, కనులయందు ఖైదు, కుడి కంటియందు అపజయం, ఎడమకంటియందు భంగపాటు, గడ్డమున రాజదండన, నోరున భయము, కంఠమున శత్రు నాశనము, కుడి భుజమున ఆరోగ్యము, ఎడమ భుజమున స్త్రీ సంగమము, కుడి ముంజేతిన కీర్తి, రొమ్మున దోషం, వెన్నుయందు శతృభయము, ఉదరమున ధాన్యలాభం, బడ్డున భీతి, పార్శ్వమున లాభం, తొడలయందు అరిష్టము, పిక్కలయందు శుభము, వేళ్ళయందు రోగము, శీలమండలయందు హాని, మోకాలియందు వాహనయోగం, పాదములయందు ప్రయాణము, పృష్ఠమున శుభం, గోళ్ళయందు వ్యయం, లింగమున దరిద్రం, లింగాగ్రమున దాంపత్య భంగం, వృషణమున చోర భయము, కేశములయందు మృత్యుభయం, క్రిందికి హాని, పైకి పాకిన మేలు, బల్లి,తొండ శరీరంపై పడిన స్నానం చేసి ఇష్ట దైవ ప్రార్థన చేసిన శుభము.

### సుస్వప్నములు

మేడ, పర్వతములు, వృక్షములు, రథములు, గుర్రము, ఏనుగులను ఎక్కుట, చూచుట, రాజు, బంగారము, ఎద్దు, ఆవు, అన్నము, పండు, పూజ, ఆవుపాలు, ఆవునెయ్యి, విప్రుడు, కన్య, వేశ్య, కళాకారుడు, రత్నములు, ముత్యములు, శంఖము, దేవతా విగ్రహములు, జలచరములు,

కోడి, కొంగ, చందనము, అగ్ని, పూలచెట్లు, ఫలవృక్షములు, మారేడు, పుణ్యక్షేత్రములు, తేనె, భక్ష్యములు, పక్షి మాంసము, పచ్చని వస్తువులు, స్త్రీని కౌగిలించుకొనుట మొ॥ చూచుట వలన ఆరోగ్యము, ధనము, భూమి, సంతతి, స్త్రీ లాభము మొ॥గు శుభ ఫలితములనిచ్చును. తెలుపు, పసుపు వర్ణములు కనబడుట మంచిది.

**దుస్స్వప్నములు:** క్రూర జంతువులు, నువ్వులు, నూనె, బూడిద, ఎలుకలు, దున్నపోతు, ఉప్పు, ఊక, ఇనుము, మురికి నీరు, దొంగ, మురికి వస్తువులు, దుష్టుడు, నీటిలోను, బురదలోను మునుగుట, క్షౌరగుట, రోగము వచ్చుట, మృతవార్త వినుట మొదలగునవి మంచివి కావు.

**మంచి శకునములు:** ఇద్దరు బ్రాహ్మణులు, ఒక శూద్రుడు, ఉత్తమ విప్రుడు, క్షత్రియుడు, గజము, అశ్వము, గో వృషభములు, జల చరములు, వేశ్య, సువాసిని, దంపతులు, ఉదకము, పాలు, పెరుగు, నెయ్యి, పూలు, పండ్లు, రత్నములు, భక్ష్యములు, చెరకు, మాంసము, ఛత్రము, అద్దము, వీణ, మద్దెల, శంఖము, బాజాలు, గోమయము, మట్టి, శుభవార్త వినుట, పాలపిట్ట, గేదె, కోడి, కాకి, నెమలి, ముంగిస, మేక, శ్వాసము మొ॥లగు ఎడమ ప్రక్కనుండి వెళ్ళుట మంచిది.

**దుశ్శకునములు:** పిచ్చివాడు, గ్రుడ్డివాడు, కురూపి, రోగి, తలంటుకొన్నవాడు, గర్భిణీ స్త్రీ, తోళ్ళు, బిగ్గలు, ఉప్పు, ఊక,రాళ్ళు, ఆమేధ్యము, నువ్వులు, నూనె, మినుములు, సంధ్య, నపుంసకుడు, పిల్లి, పంది, మజ్జిగ, దూది, పుల్లలు, బూడిద, సన్యాసి, చెడ్డ జంతువులు, ఆయుధములు, దుష్టుడు, విరోధి, దుమ్ము, ఏడ్పు వినిపించుట, కిరాతకులు, కలహము, దుర్వార్తాశ్రవణం, దెబ్బ తగులుట, తొట్రు పడుట, నిరుత్సాహము మొదలైనవి.

## తేనెపట్టు పట్టుట, పుట్టలు మొలచుట, గ్రద్ద వాలుట, మొండి చెయ్యి మొలచుట

తూర్పు ధనప్రాప్తి, ఆగ్నేయమున అగ్ని భయము, దక్షిణమున మరణము, నైరుతి యందు ధనహాని, పశ్చిమమున మన్ణ క్లేశము, వాయువ్యమున పశు నష్టము, ఉత్తరమున పుత్ర నష్టము, ఈశాన్యమున సహృదాగమము. గృహము మధ్యమున యజమానికి కీడు. దోష పరిహారములకు తేనెపట్టు పట్టుటకు 2 మాసములు, పుట్టలకు 5 మాసములు, గ్రద్ద వాలుటకు 4 మాసములు, మొండి చెయ్యికి 6 మాసములు గృహమును వదిలి తిరిగి ప్రవేశించుటకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, వాస్తు పూజ, అన్నశాంతి చేసిన కీడు తొలగును.

## వివాహమునకు వధూవరులకు ఒకే నక్షత్రమైన దోషము లేనివి

రోహిణి, ఆర్ద్ర, మఖ, విశాఖ, పుష్యమి, శ్రవణం, రేవతి, ఉత్తరాభాద్ర ఈ నక్షత్రములు వధూవరులకు ఒకే నక్షత్రము అయిననూ వివాహము చేయవచ్చును. అశ్విని, భరణి, స్వాతి, ఆశ్లేష, పుబ్బ, అనూరాధ, మూల ఇవి మధ్యమములు. మిగతా నక్షత్రములు ఒక్కటైనచో వధూవరులకు నాశనం కల్గును. పాద భేదమున్న చేయవచ్చునని కొందరి మతము.

## వధూవరులకు వివాహ విషయమై వేధను కలిగించు నక్షత్రములు

అశ్విని – జ్యేష్ఠ, భరణి – అనూరాధ, కృత్తిక – విశాఖ, రోహిణి – స్వాతి
ఆర్ద్రా – శ్రవణం, పునర్వసు – ఉత్తరాషాఢ, పుష్యమి – పూర్వాషాఢ
ఆశ్రేష – మూల, మఘ – రేవతి, పూర్వ ఫల్గుణి – ఉత్తరాభాద్ర
ఉత్తర ఫల్గుణి – పూర్వాభాద్ర, హస్త – శతభిషం పరస్పర వేధ కల్గియుండును.

## రజస్వలకు దుష్ట నక్షత్రములు

భరణి, ఆశ్లేష, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, కృత్తిక, ఆర్ద్ర, పునర్వసు, మఖ, జ్యేష్ఠ నక్షత్రములు ఆది, మంగళ, శని వారములు చెడ్డవి. ఇందు రజస్వల అయిన యథావిధి శాంతి జరుపుకొనవలెను.

## మూర్తివంతములు

జన్మరాశి మొదలు 1,6,11 స్థానములందు సువర్ణమూర్తి 2,5,9 స్థానములందు రజిత మూర్తి 3,7,10 స్థానములందు తామ్రమూర్తి 4,8,12 స్థానములందు లోహమూర్తియు నగును. సువర్ణ రజిత మూర్తులు పాపస్థానములందున్ననూ శుభప్రదములందున్ననూ శుభప్రదములు. తామ్ర లోహమూర్తులు శుభస్థానములందున్ననూ అపకారులగుదురు. రవి కుజులు ప్రవేశించిన వెంటనే గురు శుక్రులు మధ్య కాలమునను, చంద్ర శనులు చివరి భాగమునను, శుభులెల్లప్పుడును మూర్తివంతములచే ఆయా ఫలమునిచ్చెదరు.

గోచారమునందు గ్రహములు రాశిప్రవేశించుటకు ముందు రవి 5వ రోజుకు, చంద్రుడు 3వ రోజుకు, కుజుడు 3వ రోజుకు, శుక్రుడు 7వ రోజుకు, గురుడు 2 మాసములకు, శని 6 మాసములకు, రాహుకేతువులు 2 మాసముల ముందుగానే రాబోవు రాశి ఫలితముల నిచ్చెదరు.

## గౌరీ పంచాంగము

### పగలు ముహూర్తములు ఒక్కొక్కటి గం. $1\frac{1}{2}$ ప్రమాణము

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| ఉద్యో | అమృ | రోగం | విషం | ఉద్యోగం | రోగం | విషం |
| లాభం | విషం | ఉద్యో | అమృ | విషం | జ్వరం | అమృ |
| విషం | ఉద్యోగం | జ్వరం | శుభం | జ్వరం | అమృ | జ్వరం |
| అమృ | లాభం | లాభం | ఉద్యో | లాభం | కలహం | ఉద్యో |
| శుభం | జ్వరం | అమృ | రోగం | అమృ | లాభం | శుభం |
| ధనం | అమృ | ఉద్యో | శుభం | విషం | సుఖం | లాభం |
| అమృ | ఆదా | విషం | ధనం | కలహం | ధనం | ధనం |
| విషం | ధనం | లాభం | అమృ | జ్వరం | అమృ | లాభం |

### రాత్రి సుముహూర్తము ఒక్కొక్కటి గం. $1\frac{1}{2}$ ప్రమాణము

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| శుభం | రోగం | జ్వరం | లాభం | శుభం | అమృ | విషం |
| అమృ | లాభం | ఉద్యో | రోగం | రోగం | జ్వరం | ఉద్యో |
| జ్వరం | ఉద్యో | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| రోగం | ధనం | లాభం | ఉద్యో | లాభం | లాభం | అమృ |
| కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యో | శుభం | కలహం |
| లాభం | అమృ | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| ఉద్యో | విషం | ఉద్యో | ధనం | లాభం | అమృ | అమృ |
| రోగం | జ్వరం | ధనం | లాభం | ఉద్యో | విషం | లాభం |

## మేషాది లగ్న ప్రమాణములు - పుష్కర కాలములు

| | లగ్నప్రమాణం ఘ | పుష్కర ఘ | | లగ్నప్రమాణం ఘ | పుష్కర ఘ |
|---|---|---|---|---|---|
| మేషం | 4-22 | 3-3 | తుల | 5-24 | 4-20 |
| వృషభం | 5-1 | 2-20 | వృశ్చికం | 5-35 | 1-18 |
| మిథునం | 5-31 | 4-23 | ధనుస్సు | 5-18 | 3-43 |
| కర్కాటకం | 5-31 | 1-17 | మకరం | 4-39 | 2-10 |
| సింహం | 5-17 | 3-42 | కుంభం | 4-8 | 3-18 |
| కన్య | 5-13 | 2-26 | మీనం | 4-1 | 0-56 |

## నాడీకూటాపవాదము

శ్లో॥ దంపత్యోర్జన్మనక్షత్రే ఏకనాడీగతేయది।
తయోఃపరస్పరం నిత్యమత్యంతకలహోభవేత్॥
దంపత్యోరేకరాశిత్వేభిన్న మృక్షంభవేద్యది।
నక్షత్రైక్యేభిన్న రాశౌ నాడీదోషోనవిద్యతే॥

తా॥ దంపతుల నక్షత్రంబులు ఏకనాడిలో చేరియుండిన వారికి సతతము కలహముగా నుండును. (మరణభయము చెప్పబడ లేదు) మరియు దంపతుల నక్షత్రమొకటే అయి రాశిభేదమున్నను; రాశియొకటియై నక్షత్ర భేదమున్నను; ఈనాడీ దోషవిచార మక్కర లేదనియును ఇంకయును -

శ్లో॥ కరగ్రహేపృష్ఠనాడ్యా ననింద్యే ఇతియద్వచః।
తత్క్షత్రియాదివిషయం గౌతమ్యాయామ్యతస్తథా॥

తా॥ వివాహమున పార్శ్వనాడీ నింద్యము కాదనుమాట బ్రాహ్మణే తరులైన క్షత్రియాదులలో పాటింపదగును. మరియు, ఈ నాడీ దోషము గోదావరికి దక్షిణముననుండు వారు పాటించనవసరం లేదని జ్యోతిర్నిబంధ జ్యోతిఃప్రకాశవచనంబులు.

## నాడీదోష పరిహారము

శ్లో॥ అహిర్బుధ్న్యద్వయేచైవ ప్రాజాపత్యత్రయోతథా। కృత్తిపుష్యవిశాఖాసు నాడీదోషోనవిద్యతే॥

తా॥ ఉత్తరాభాద్ర రేవతులయందును, రోహిణీ మృగశీర్ష ఆర్ద్రల యందును, కృత్తికపుష్య విశాఖల యందును, స్త్రీ పురుష నక్షత్రము ఏక నాడియైననూ నాడీ దోష పరిహారమైనందున నిస్సందేహముగా వివాహము చేసుకొనవచ్చును.

## నవగ్రహములు - ఆధిపత్య సంఖ్యలు

సూర్యుడు - 1 చంద్రుడు - 2 గురుడు - 3
రాహువు - 4 బుధుడు - 5 శుక్రుడు - 6
కేతువు - 7 శని - 8 కుజుడు - 9

1. **సంఖ్యకు అధిపతి రవి :** వివేకము, సాహసము, కార్యజయము, ధనలాభము కల్గును.
2. **సంఖ్యకు అధిపతి చంద్రుడు :** అస్థిరము, స్థాన చలనము, నిదానముగా కార్యానుకూలత.
3. **సంఖ్యకు అధిపతి గురుడు:** శుభము, ధనలాభము, భోగము, ఈప్సితార్థము అనుకూలతలు జరుగును.
4. **సంఖ్యకు రాహువు అధిపతి :** ప్రయత్నముల యందు జయము, సౌఖ్యము, ధనప్రాప్తి.
5. **సంఖ్యకు అధిపతి బుధుడు :** కార్యానుకూలత, విద్యావంతులతో పరిచయము ఉద్యోగ వ్యాపారాదులలో అభివృద్ధి కల్గును.
6. **సంఖ్యకు అధిపతి శుక్రుడు :** స్త్రీ సౌఖ్యము, భోగము, స్త్రీమూలక ధన లాభము, నూతన వస్త్ర ప్రాప్తి, వాహన సౌఖ్యము కల్గును.
7. **సంఖ్యకు అధిపతి కేతువు :** చిత్ర విచిత్రమైన విషయములు జరుగును. నూతన పరిచయము, వేదాంత గోష్ఠి తీర్థ యాత్రా సంచారము అభిప్రాయ ముల యందు మార్పును కల్గును.
8. **సంఖ్యకు అధిపతి శని:** ప్రతికూల ఫలితములు, నీచ జన సహవాసము, ధన వ్యయము, మలిన వస్త్రధారణ.
9. **సంఖ్యకు అధిపతి కుజుడు :** కలహము, ధన వ్యయము, అనారోగ్యము, అస్థిరము, మనస్థాపము.

నవరత్నములలో అనుకూలమగు రత్నమును ఒక దానిని ధరించుటచే ప్రతికూల గ్రహ దోషము ఎక్కువ భాగం తొలగి శుభ ఫలములు కల్గును. అంతియే కాక వీటి ద్వారా ఎంతో మనో ధైర్యాన్ని పొందగలుగుతాము. వాటి వలన మనము ఎంచుకొన్న లక్ష్యాలను సాధించగలుగుతారు.

| జనన తేది | జన్మ నక్షత్రము | అధిపతి | ధరించవలసిన రత్నము |
|---|---|---|---|
| 1. | కృత్తిక, ఉత్తర ఉత్తరాషాఢ | రవి | కెంపు (మాణిక్యము) |
| 2. | రోహిణి, హస్త, శ్రవణం | చంద్రుడు | ముత్యము |
| 3. | పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర | గురుడు | పుష్యరాగము (కనక పుష్యరాగము) |
| 4. | ఆర్ద్ర, స్వాతి, శతభిషం | రాహువు | గోమేధికము |
| 5. | ఆశ్రేష, జ్యేష్ఠ, రేవతి | బుధుడు | పచ్చ (మరకతము) |
| 6. | భరణి, పుబ్బ, పూర్వాషాఢ | శుక్రుడు | వజ్రము |
| 7. | అశ్విని, మఘ, మూల | కేతువు | వైఢూర్యము (పిల్లికన్ను రాయి) |
| 8. | పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర | శని | నీలమణి |
| 9. | మృగశిర, చిత్ర, ధనిష్ఠ | కుజుడు | పగడము |

# గృహవాస్తు ఉపయుక్త విషయములు

## వాస్తురీత్యా సింహద్వార నిర్ణయమ్

| | ఈశా | తూర్పు | ఆగ్నేయం | |
|---|---|---|---|---|
| ఉత్తరం | శ | అ | క | దక్షిణం |
| | య | వాస్తు అర్పణం | చ | |
| | ప | త | ట | |
| | వాయువ్యం | పడమర | నైఋతి | |

సృష్టిలో ప్రతి మానవునికి నివాస గృహం ముఖ్యావసరం. వారి వారి పేర్లను బట్టి పేరులోని మొదటి అక్షరమునుబట్టి వర్గులుగా విభజించి స్వవర్గు, శత్రువర్గులుగా నిర్ణయించబడినవి. ఈ రీత్యా సింహద్వారము పెట్టి గృహము నిర్మించుకొనిన యెడల ఆ ఇల్లు సకల సౌభాగ్యములు అందించును.

**అష్టవిధి దిగ్వర్గులు:** అ లగాయతు అః వరకు అవర్గు, క లగాయతు జ వరకు కవర్గు, చ లగాయతు ఞవరకు చవర్గు, టి లగాయతు వ వరకు యవర్గు, శ లగాయతు ఱ వరకు శవర్గులుగా విభజించబడినవి. **అ వర్గు** వారికి తూర్పు స్వవర్గు దానికి ఐదవ వర్గు పడమర శత్రువర్గు, క వర్గు వారికి ఆగ్నేయం స్వవర్గు వాయువ్యం శత్రువర్గు, **చ వర్గు** వారికి దక్షిణం స్వవర్గు దానికి ఐదవది ఉత్తరం శత్రువర్గు, **ట వర్గు** వారికి నైరుతి స్వవర్గు, ఈశాన్యం శత్రువర్గు, **త వర్గు** వారికి పశ్చిమం సువర్గు, తూర్పు శత్రువర్గు, **ప వర్గు** వారికి వాయువ్యం స్వవర్గు, ఆగ్నేయం శత్రువర్గు, **య వర్గు** వారికి ఉత్తరం స్వవర్గు, దక్షిణం శత్రువర్గు, **శ వర్గు** వారికి ఈశాన్యం స్వవర్గు దానికి ఐదవది నైఋతి శత్రువర్గులు పరిగణించాలి.

అవర్గు వారు తూర్పు ఇల్లు - పశ్చిమ సింహద్వారం (ఉదా: అప్పారావు, ఉదయ్)
కవర్గు వారు దక్షిణపు ఇల్లు - పశ్చిమం, ఉత్తర సింహద్వారం (ఉదా: కామేశ్వరరావు..)
చవర్గు వారు దక్షిణపు ఇల్లు - ఉత్తర సింహద్వారం (ఉదా: చంద్రశేఖర్, జయంత్...)
టవర్గు వారు పశ్చిమం ఇల్లు- తూర్పు సింహద్వారం (ఉదా: ఠాగూర్..)
తవర్గు వారు పశ్చిమం ఇల్లు - తూర్పు సింహద్వారం (ఉదా: తారకరామారావు)
పవర్గు వారు వాయువ్య ఇల్లు- తూర్పు సింహద్వారం (ఉదా: పవన్‌కుమార్..)
యవర్గు వారు ఉత్తరపు ఇల్లు - దక్షిణపు సింహద్వారం (ఉదా: యాదగిరి)
శవర్గు వారు తూర్పు ఇల్లు - పశ్చిమ సింహద్వారం (ఉదా: శంతన్‌కుమార్..)

మరియు మిత్రవర్గులను రాజవీధిని అనుసరించి కూడ సింహద్వారం నిర్ణయింపవలెను. ఇలా వర్గునిబట్టి సింహద్వారం నిర్ణయించడం పూర్వ సాంప్రదాయమైయున్నది. మరియు రాశులను బట్టి కర్కాటక, వృశ్చిక, మీన రాశులవారు తూర్పు సింహద్వార గృహమును, కన్యా మకర, మిధున రాశులవారు దక్షిణ సింహద్వార గృహమును, తుల, కుంభ, వృషభ రాశులవారు పశ్చిమ సింహద్వార గృహమును, మేష, సింహ, ధనూ రాశులవారికి ఉత్తర సింహద్వార గృహము శ్రేష్ఠమని జ్యోతిర్నిబంధమను గ్రంథము చెప్పబడినది.

నివాస స్థలం దీర్ఘచతురస్రాకారముగా నుండట ఉత్తమం, చతురస్రాకారము మధ్యమము. త్రికోణాకారము లేక విషమకోణ స్థలములు మంచివి కావు. గృహ నిర్మాణము చేయు స్థలము నందు వృక్షములు తదితరములు ముందుగా తీసివేయవలెను. గృహ నిర్మాణము యోగ్యమైన మాసముల యందు ఆరంభించిన శుభప్రదము. నిర్మించే గృహము చుట్టూ ఆవరణలు తగు మాత్రముగా అంశముల వారీగా వదిలిపెట్టవలెను. ఇంటి చుట్టూ ఖచ్చితముగా ఖాళీ ప్రదేశము ఉండవలెను. ప్రధాన గృహము మధ్య ఏర్పరచి దానికి అవసరమగు ఉపగృహములు కూడా కట్టవచ్చును. గృహావరణము నందు ప్రధాన గృహము సర్వోన్నతముగా ఉండవలెను. ప్రధాన గృహము దక్షిణ పడమర ప్రహరీ గోడలపై చేర్చి ఉండరాదు. టాయిలెట్స్ వాయువ్య, ఆగ్నేయ, నైఋతి భాగములలో ఉండవచ్చును. సెప్టిక్ ట్యాంక్‌లు వాయువ్య, ఆగ్నేయ భాగములలో మాత్రమే ఉండవలెను. గృహ మధ్యభాగము, గర్భములో గోతులు త్రవ్వరాదు. సర్వాయ గణితముతో బాటు గర్భగణితము తప్పనిసరిగా ఉండుట శ్రేయస్కరము. గర్భ ప్రమాణము 4 గజములకు ఎక్కువగానీ తక్కువగానీ ఉండరాదు. నిర్మించే గృహానికి ద్వారములు, కిటికీలు సరిసంఖ్యలో ఉండేటట్లుగా చూడవలెను. శాల్తీలు అన్నీ పై ఎత్తు సమానముగా ఉండవలెను. వెనుబద్ద కల్గిన కర్ర యిండ్లకు దూలములు సరి సంఖ్యలో ఉండవలెను. శాల్తీలకు పైన దూలములు ఉండరాదు. శాల్తీలకు ఎదురుగా గోడ, స్తంభములు ఉండకూడదు. సింహద్వారం ఎదురుగా వృక్షములు, స్తంభము ఉండరాదు. ఇంటిలో నీటి వాటము ఈశాన్యదిక్కుకు ప్రవహించు నట్లు చేయవలెను. ఈశాన్య భాగము నుంచి రోడ్డును అనుసరించి డ్రైనేజీ నిర్మించు కొనవలెను. గృహ నిర్మాణమునకు వైశాఖ, కార్తీక, మాఘ, ఫాల్గుణ మాసములు ఉత్తమము. సింహశ్రావణము ఉత్తమము. చైత్ర, శ్రావణ,మార్గశిర మాసములు మధ్యమములు. మిగిలిన మాసములు నిషిద్ధములు.

**శ్లో॥ మార్గతరు కోణకూపస్థంభభ్రమవిద్ధమశుభదం ద్వారమ్। ఉచ్ఛ్రాయాద్ ద్విగుణం మితం త్యక్త్వా భూమించ నదోషయ॥** తా॥ గృహద్వారమునకు ఎదురుగా మార్గము - వృక్షము, ఎదుటివారి గృహము యొక్క కోణం, నుయ్యి, స్థంభము ఎదురుగా వచ్చుచున్న కాలువ అశుభప్రదము - కానీ గృహ ద్వారమునకు రెట్టింపు స్థలము మధ్యన ఉన్నచో ఆ దోషము పరిహారమగునని బృహత్సంహితలో చెప్పబడినది.

---

## వృషభచక్రము

| | | | |
|---|---|---|---|
| 3. మృత్యువు | 7. దుర్దశ | 11. ధైర్యము | 14. భ్రమణము |
| 18. ధనము | 22. ధాన్యము | 25. సంపత్తు | 28. పశువృద్ధి |

## కలశచక్రము

| | | | |
|---|---|---|---|
| 1. శిరచ్ఛేదము | 5. ప్రవాసము | 9. భయము | 13. ధాన్యము |
| 17. నిర్ధనము | 21. గర్భస్రావము | 24. లక్ష్మీ ప్రదం | 27. ఆయుష్యము |

సూర్య నక్షత్రము లగాయితూ చంద్ర నక్షత్రము వరకు లెక్కింపగా నగుసంఖ్య బట్టి పై ఫలమునెరుగవలెను. వృషభ చక్రమందు అభిజిత్తును చేర్చవలెను. గ్రహారంభ ప్రవేశములకు వృషభ చక్రమును, ప్రవేశమునకు కలశ ప్రవేశమును చూడవలెను.

## గ్రామార్వణము

గ్రామనక్షత్రము మొదలు నామనక్షత్రము వరకు లెక్కింపగా 5 శిరస్సున ధన లాభము, 2 ముఖమున ధననష్టము, 5 హృదయము ధన ధాన్య లాభము, 6 పాదముల యందు దారిద్ర్యము, 1 పృష్ఠము శరీర ఆయాసము, 4 నాభియందు శుభము, 2 గుహ్యమున భయము, 1 దక్షిణ హస్తమున శుభము, 1 వామ హస్తమున దారిద్ర్యము.

## వాస్తు పురుష స్థితి

వాస్తు పురుషుడు భాద్రపద ఆశ్వీయుజ కార్తీక మాసములందు తూర్పు శిరస్సుగను, మార్గశిర పుష్యమాఘ మాసములందు దక్షిణశిరస్సుగను, ఫాల్గుణ చైత్ర వైశాఖ మాసములందు పశ్చిమ శిరస్సుగను, జ్యేష్ఠ, ఆషాఢ,శ్రావణ మాసములందు ఉత్తర శిరస్సుగను ఎడమవైపునకు తిరిగి శయనించును. వాస్తు పురుషుని పాద దృష్టుల దిక్కున సింహద్వారము ఉంచవలెను. ఇది త్రైమాసిక వాస్తు.

## క్షణిక వాస్తు నిర్ణయము

వాస్తు పురుషునకు ప్రతి దినమందును పగలు మొదటి ఝూమునను, రాత్రి మొదటి ఝూమున ఉత్తర శిరస్సుగను, 2వ ఝూమునందు తూర్పు శిరస్సుగను, 3వ ఝూమునందు దక్షిణ శిరస్సుగను, 4వ ఝూమునందు పడమర శిరస్సుగను ఎడమవైపునకు తిరిగి శయనించును. ఆయా రూపములలో గృహారం భము చేయు గృహములకు వాస్తు పురుషుని పాదదృష్టుల వైపు సింహద్వారములు ఉంచవలెను. పైన చెప్పబడిన త్రైమాసిక వాస్తు నియమములచే గృహ నిర్మాణమునకు శంఖుస్థాపన (గృహారంభము) సమ యము లభింపని యెడల క్షణిక వాస్తు (యామవాస్తు) ననుసరించి గృహనిర్మాణము చేయుట ఆచారమై యున్నది. మరియు నాల్గువైపుల సింహద్వారము లుండు చతుశ్శాల (మండువా లోగిలి)కు అన్ని మాసములం దును, శంఖుస్థాపన చేయ వచ్చును. మరియు రవి స్థిరరాశులగు వృషభ, సింహ, వృశ్చిక, కుంభరాశులలో సంచరించు కాలము ఏకశిలా (ఒంటిగర్భము) సర్వముఖ గృహములకు శంఖు స్థాపన చేయవచ్చును.

## తారాబలమును చూచుట

తారాబలము॥ జన్మనక్షత్రము, (లేక నామ నక్షత్రము) మొదలు దిననక్షత్రమువరకు లెక్కించి ఆ సంఖ్యను తొమ్మిదిచే భాగించగా మిగిలినసంఖ్య 1. జన్మతార, 2. సంపత్తార, 3. విప త్తార, 4. క్షేమతార, 5. ప్రత్యక్తార, 6. సాధనతార, 7. నైధనతార, 8. మిత్రతార, 9. పరమ మైత్రతార.

పై చెప్పబడిన తొమ్మిది తారలలో జన్మతార వలన దేహనాశమును, సంపత్తార వలన సంపదయును, విపత్తార వలన కార్యనాశమును, క్షేమతార వలన క్షేమమును, ప్రత్యక్తార వలన కార్యహానియు, సాధనతార వలన కార్యసాధనమును, నైధనతార వలన మరణమును, మిత్రతార వలన సుఖ సంపద్వృద్ధియు, పరమ మైత్రతార వలన దేహసౌఖ్యమును కలుగును.

శుభతారలు : సంపత్-క్షేమ-సాధన-మిత్ర-పరమ మైత్రములు॥

అశుభతారలకు దానములు : జన్మతారకు శాకము- విపత్తారకు గుడము-ప్రత్యక్తారకు లవణము, నైధనతారకు తిలసహిత, కాంచనము. అశుభతారయందు మిక్కిలి క్రూరకాలము- జన్మతారయందు 3 పాదము, విపత్తారయందు 1 పాదము, ప్రత్యక్తారయందు 4 పాదము, నైధనతారయందు 2 పాదము.

**శ్లో ॥ ప్రథమే ప్రథమం త్యాజ్యం ద్వితీయేతు తృతీయకం ।**
**తృతీయే పంచమంత్యాజ్యం నైధనం త్రిషువర్జయేత్॥**

తా ॥ పర్యాయగణనమున 1-వ పర్యాయము జన్మతారయు, 2-వ పర్యాయము విపత్తారయు, 3-వ పర్యాయము ప్రత్యక్తా రయు, మూడు పర్యాయములయందు నైధనతారయు పనికిరావు.

## చంద్రబలమును చూచుట

చంద్రబలము॥ జన్మరాశి (లేక నామరాశి) మొదలు 1, 3, 6, 7, 10, 11 రాశులయందు చంద్రుడు శుభుడు. 2,4, 5, 8, 9, 12 రాశులయందు అశుభుడు. విశేషమేమనగా శుక్లపక్షమున 2-5-9 రాశులయందును, కృష్ణ పక్షమున 4-8-12 రాశులయందును శుభుడు. తల్లి కుమారుని రక్షించిన విధంగా చంద్రుడు రక్షిస్తాడు.

## పంచక రహితమును చేయుట

పంచకము ॥ ప్రతిపదాది తిథులు, భానువారాది వారములు, అశ్విన్యాది నక్షత్రములు, మేషాది లగ్నములను జేర్చి ఆ సంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య (1) మృత్యు, (2) అగ్ని, (4) రాజ, (6) చోర, (8) రోగ పంచకములు అనబడును. ఇవి అశుభములు, చోర రోగములు రాత్రియందును, రాజ, అగ్ని పంచకములు పగటియందును, మృత్యువు దివారాత్రముల యందును పనికిరానేరావు. అవసరమై ఆచరించవలసి వచ్చి నప్పుడు 1-2-4-6-8 పంచకములకు క్రమముగా రత్నములు, చందనము, నిమ్మపండ్లు, దీపము, ధాన్యము దానముచేసిన రోగ పరిహారమగును అని కొందరి మతము. శాక, గుడ, లవణ, నువ్వులతో బంగారము మొ॥వాటిని దానము చేయవలెనని కొందరి మతము.

## కుజదోషము - పరిహారములు

శ్లో॥ ధనే వ్యయేచ పాతాళే జామిత్రే చాష్ట మే కుజే.
స్త్రీణాం భర్తృ వినాశాయ పుంసాంభార్యావినాశనం॥

జన్మ లగ్నాత్తు 2,4,7,8,12 రాశులయందు కుజుడున్న కుజదోష మందురు. కుజుడు స్వ, ఉచ్ఛ, మిత్ర, క్షేత్రముల యందున్నను గురు, శుక్ర, చంద్ర గ్రహములతో కూడియున్నను కుజ దోషము పరిహారమగును. మరియు జన్మ లగ్నాత్తు, చంద్ర లగ్నాత్తు, శుక్ర లగ్నాత్తు వీనిలో ఏ రెంటిరీత్యా కుజ దోషమున్నను కుజ దోషము పరిహార మగును. మరియు భార్యా భర్తల ఇరువురి జాతకముల యందును కుజ దోషమున్నచో పరిహారమగును. మరియు కుజ దోషమునకు జాతక రీత్యా అనేక పరిహారములు చెప్పబడినవి. కావున విజ్ఞులచే పరిశీలించి తగు నిర్ణయము తీసుకొనవలెను.
ఈ క్రింది శ్లోకములో కుజుడు దుష్ట స్థానములో ఉండిననూ బుధుడు లేక బృహస్పతితో చేరిననూ వారివల్ల చూడబడిననూ అంగారక దోషము లేదని చెప్పబడుచున్నది.

శ్లో॥ వాగంబుకందర్పమృతిం వ్యయస్థే కుజేతు పాణిగ్రహణం నకుర్యాత్
బుధార్యయుక్తే అథవా నిరీక్షితే తద్దోషనాశం ప్రవదంతి నంతః

అంగారక గ్రహము చంద్ర, శుక్రులకు 2, 4, 7, 8, 12 స్థానములలో యుండిననూ అట్లు లేని జాతకునకు పాణిగ్రహణము చేయించకూడదు. అయిననూ బుధుడైనా, గురువైననూ ఇట్టి అంగారకునితో చేరిననూ లేక అంగారకుని చూచిననూ దోషముండదని శాస్త్రప్రమాణము.
కుజదోషములేని నక్షత్రములు: అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, ఉత్తర, స్వాతి, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములకు కుజ దోషము పరిగణనలోనికి తీసుకోనవసరం లేదు.

## వివాహ పొంతనకు వింశతి (వర్గ) కూటములు

**శ్లో॥ నాడీ రాశి తదీశ యోని వనితాద్దీర్ఘాగణశ్చాప**

**షడ్వర్గాముఖ్య తరా వివాహసమయే శేషాస్తు మధ్యాస్తతః ॥**

తా॥ నాడీ కూటము, రాశి వర్గము, గ్రహమైత్రి, యోని, స్త్రీ దీర్ఘ, గణకూట వర్గములు ఈ ఆరు వర్గములు మిగుల ముఖ్యములు. మిగిలిన పధ్నాలుగు వర్గులు మధ్యమంబులు.

### వింశతివర్గ నామములు

| | | |
|---|---|---|
| 1. నాడీ వర్గము | 2. రాశివర్గము | 3. గ్రహమైత్రవర్గము |
| 4. యోనివర్గము | 5. స్త్రీ దీర్ఘ వర్గము | 6. గణవర్గము |
| 7. మహేంద్రవర్గము | 8. గణితగతాయుష్యవర్గము | 9. ఆయవర్గము |
| 10. వశ్యవర్గము | 11. దినవర్గము | 12. జాతివర్గము |
| 13. వేదావర్గము | 14. పక్షివర్గము | 15. రజ్జువర్గము |
| 16. యోగినీవర్గము | 17. లింగవర్గము | 18. భూతవర్గము |
| 19. చంద్రయోగవర్గము | 20. గోత్రవర్గము | |

### 1. నాడీ వర్గః

చతుష్పాద నక్షత్రములు. ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి అశ్విన్యాదిగా మూడు వ్రేళ్ళయందును, త్రిపాన్నక్షత్రములు. ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి కృత్తిక మొదలుగా నాలుగు వ్రేళ్లయందును, ద్విపాన్నక్షత్రములు. ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి మృగశిర మొదలుగా అయిదు వ్రేళ్ళయందును లెక్కించగా కన్యాజన్మ నక్షత్రము వరుని జన్మనక్షత్ర మున్న వ్రేలియందు కాక మరొక వ్రేలియందున్న శుభకరమున్నూ, సౌభాగ్య ప్రదాయకమున్నూ అగుచున్నది అని తెలియవలెను.

### 2. రాశివర్గము

ఫలం :

| | | |
|---|---|---|
| స్త్రీ రాశికి – పురుష రాశికి | 12 అయిన | దీర్ఘాయుష్యం |
| పురుషరాశికి – స్త్రీ రాశికి | 2 అయిన | దీర్ఘాయుష్యం |
| వ్యుత్క్రమముగా | | |
| స్త్రీరాశికి – పురుషరాశికి | 2 అయిన | మృత్యువు |
| పురుషరాశికి – స్త్రీ రాశి | 12 అయిన | మృత్యువు |

ఇటులనే పై భాగములను తెలియదగియున్నది.

అనగా స్త్రీ రాశికి పురుషరాశి 12-11-10-9-8 అయిన క్రమముగా దీర్ఘాయుష్యం, సౌఖ్యం,ధనసమృద్ధి, శుభము, పుత్రసంపదలు కలుగును. శుభకరములు అని తెలియ వలయును. స్త్రీ రాశికి పురుషరాశి 2-3-4-5-6 అయిన క్రమముగా మరణము, ద్ఃఖము, దారిద్ర్యము, అశుభము, పుత్రనాశనము కలుగును. గాన అశుభకరమని తెలియదగియున్నది.

స్త్రీరాశి పురుషరాశి ఒక్కటియైనను, సమసప్తక రాశులైనను అత్యుత్తమము. అనగా పుత్రలాభము, అన్యోన్యానురాగము, మాంగల్యము, సర్వసంపదలు లభించును. శుభదాయకము అని తెలియదగియున్నది.

### 3. గ్రహమైత్రవర్గ

| గ్రహములు | రవికి | చంద్రునకు | కుజునకు | బుధునకు | గురునకు | శుక్రునకు | శనికి |
|---|---|---|---|---|---|---|---|
| మిత్రులు | చంద్రుడు– కుజుడు– గురుడు | రవి – బుధుడు | రవి – చంద్రుడు గురుడు | రవి – శుక్రుడు | రవి – చంద్రుడు కుజుడు | బుధుడు శని | బుధుడు శుక్రుడు |
| సములు | బుధుడు | కుజుడు, గురుడు, శుక్రుడు,శని | శని, శుక్రుడు | కుజుడు గురుడు శని | శని | కుజుడు గురుడు | గురువు |
| శత్రువులు | శుక్రుడు శని | 0 | బుధుడు | చంద్రుడు | బుధుడు శుక్రుడు | రవి చంద్రుడు | రవి, చంద్రదు కుజుడు |

ఈ చక్రము నైసర్గికమగు (స్వభావసిద్ధమగు) శత్రుత్వమును, మిత్రత్వమును, సమత్వమును తెలియచేయుచున్నది.

**4. యోనివర్గః ॥** అశ్విని – శతభిషం గుఱ్ఱములు, భరణి–రేవతి యేనుగులు, కృత్తిక – పుష్యమి మేకలు, రోహిణి – మృగశిర సర్పములు, ఆర్ద్ర – మూల కుక్కలు, పునర్వసు–ఆశ్లేష పిల్లులు, మఖ –పుబ్బ ఎలుకలు, హస్త – స్వాతి ఎనుములు, చిత్త – విశాఖ పులులు, అనూరాధ – జ్యేష్ఠ లేడి, ఉత్తరఫల్గుణి– ఉత్తరాభాద్ర ఆవులు, అభి – ఉత్తరాషాఢ ముంగిసలు, పూర్వాభాద్ర – ధనిష్ఠ సింహములు, పూర్వాషాఢ – శ్రవణం కోతులు ఈ నక్షత్రముల జంటలలో మొదటి నక్షత్రము పురుష నక్షత్రముగాను, రెండవ నక్షత్రము స్త్రీ నక్షత్రముగాను తెలియదగియున్నది.

**ఫలం :** తా॥ స్త్రీ పురుషులు ఏక యోనివర్గంలో చేరియున్న సంపద కలుగును. వేరు వేరు యోనివర్గములలో నున్న మధ్యమ ఫలము. శత్రుత్వము గల యోనివర్గములలో చేరిన అశుభప్రదము మరియు స్త్రీ తారలకు స్త్రీ తారల తోటి సంబంధము కలుగకూడదు. అట్లు జరిగెనేని మధ్యమ ఫలము, పురుష తారలకు పురుష తారలతోటి సంబంధము కలిగిన దాంపత్యం. సర్వకాల సర్వావస్థలయందును కలహములు కల్గి అశుభమును పొందుచున్నది.

**5. స్త్రీ దీర్ఘవర్గః॥** వధూనక్షత్రమారభ్య వరభంచోర్ధ్వసంస్థితమ్। వరభం శుభదంప్రో క్తమితిదైవ విదాంవరైః।
ఫలం : తా॥ వధూ నక్షత్రము మొదలు వర నక్షత్రము వరకు లెక్కింపగా ప్రథమ నవకములో చేరియున్న అశుభం, సదాకలహ ప్రదము అనియు, రెండవ నవకములో చేరియున్న మధ్యమఫలము అనియు, మూడవ నవకములో చేరియున్న శుభదాయకము, సుఖదాయకము అనియు దైవజ్ఞులలో కొందరు చెప్పుచున్నారు. మరికొందరు అట్లు లెక్కించుటలో వరనక్షత్రము వధూనక్షత్రము నుండి 13 నక్షత్రములకు పైనయున్న అత్యంత శుభదాయకమని చెప్పుచున్నారు. మరికొందరు వరనక్షత్రము వధూ నక్షత్రమునకు పై సంఖ్యలో నున్న శుభకరమేననియు చెప్పుచున్నారు.

**6. గణవర్గః॥** పునర్వసు, పుష్యమి, స్వాతి, హస్త, శ్రవణం, రేవతి, అనూరాధ, మృగశిర, అశ్విని ఈ తొమ్మిది నక్షత్రములు దేవగణ నక్షత్రములు. రోహిణి, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, ఆర్ద్ర, ఉత్తరఫల్గుణి, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర ఈ తొమ్మిది నక్షత్రములు మనుష్య గణ నక్షత్రములు. కృత్తిక, ఆశ్లేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం ఈ తొమ్మిది నక్షత్రములు రాక్షస గణనక్షత్రములు.

ఫలం : శ్లో॥ స్త్రీ రాక్షసగణాజ్ఞాతా హంతి మర్త్యగణం పరమ్ ।

తా॥ వధూవరుల నక్షత్రములు ఏకగణమైన ఉత్తమం, దేవ మనుష్యగణములలో చేరిన మ ధ్యమం, దేవ రాక్షస గణములలో చేరిన కలహం, మనుష్య రాక్షస గణములలో చేరిన మరణం అని తెలియదగినది.

## 7. మహేంద్రవర్గః॥

ధూనక్షత్రం మొ॥ వరనక్షత్రం వరకు గణనముచేయగా 4-7-10-13-16- 19-22-25

**ఫలం:** ఈ ఎనిమిది వర్గములు మహేంద్ర వర్గములు. ఈ సంఖ్యలు వచ్చేనేని దంపతులకు సుపుత్ర ప్రదములు. ఇతర వర్గములు (అనగా 1-2-3-5-6-8-9-11-12-14-15-17-18-20-21-23 -24-26-27) ఈ సంఖ్యలు వచ్చేనేని దంపతులకు కలహ ప్రదము అని తెలియవలెను.

## 8. గణితగతాయుష్యవర్గః॥

వధూవరుల జన్మనక్షత్రములలో వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు అభిజిత్తుతో లెక్కించవలెను). లెక్కించి ఆ సంఖ్యను 7చే గుణించి 28చే భాగించగా మిగిలిన శేషము వధూశేషము. తిరిగి ఇటులనే వరనక్షత్రము మొదలు వధూనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే పెంచి 28చే భాగించగా మిగిలిన శేషము వరశేషము.

ఫలం: ఈ వరశేషము వధూశేషముకంటె తక్కువ అగునెడల దంపతులలో ముందు పురుషునకు మరణం కలుగును. వరశేష మధికమాయెనేని ముందు స్త్రీకి మరణం కలుగును అని తెలియవలెను.

## 9. ఆయవర్గః

| | | | | |
|---|---|---|---|---|
| తూర్పు - ధ్వజ | అశ్విని | ఆశ్లేష | అనూరాధ | పూర్వాభాద్ర |
| ఆగ్నేయం - ధూమ | భరణి | మఖ | జ్యేష్ఠ | ఉత్తరాభాద్ర |
| దక్షిణం - సింహ | కృత్తిక | పుబ్బ | మూల | రేవతి |
| నైఋతి - శునక | రోహిణి | ఉత్తర | పూర్వాషాఢ | |
| పడమర - వృషభ | మృగశిర | హస్త | ఉత్తరాషాఢ | |
| వాయువ్యం-ఖర | ఆర్ద్ర | చిత్త | శ్రవణం | |
| ఉత్తరం - గజ | పునర్వసు | స్వాతి | ధనిష్ఠ | |
| ఈశాన్యం - కాక | పుష్యమి | విశాఖ | శతభిషం | |

ఫలం: వధూవరుల జన్మనక్షత్రములలో పురుష జన్మనక్షత్రముయే ఆయముగల నక్షత్రము లలోనున్నదో తెలుసుకొని ఆ ఆయమునకు అయిదవ ఆయమున గల నక్షత్రములయందు స్త్రీ జన్మనక్షత్రముండెనేని నిత్యము వధూవరులు కలహములు కలిగియుందురు.

## 10. వశ్యవర్గః॥

| | |
|---|---|
| మేషరాశికి సింహవృశ్చికరాశులు | వశ్యములు |
| తులారాశివారికి మకర కన్యారాశులు | వశ్యములు |
| వృషభరాశికి కటక తులారాశులు | ,, |
| వృశ్చికరాశి వారికి కటకరాశి | ,, |
| మిథునరాశికి కన్యారాశి | ,, |
| ధనూరాశికి మీనరాశి | ,, |
| కర్కాటక రాశికి వృశ్చిక ధనూరాశులు | ,, |
| మకరరాశికి మేష కుంభరాశులు | ,, |
| సింహరాశికి తులారాశి | ,, |
| కుంభరాశికి మేషరాశి | ,, |
| కన్యారాశికి మీన మిథునరాశులు | ,, |
| మీనరాశికి మకరరాశి | ,, |

**ఫలం: శ్లో॥ "వశ్యయోగాచ్ఛుభం ప్రోక్తం స్త్రీరాశేః పురుషస్య చ"**

తా॥ స్త్రీ రాశికి పురుషరాశికి వశ్యయోగము కలుగుట వలన శుభమని తెలియదగినది.

## 11. దినవర్గః॥

శ్లో॥ కన్యాదివర ఋక్షాంతం గణయేన్న వభాజితమ్।
శిష్టం సమంయది శుభం విషమంచే దరిష్టదమ్॥

ఫలం: తా॥ వధూనక్షత్రం మొదలుకొని వరనక్షత్రం వరకు లెక్కించి 9చే భాగించగా శేషం 1. మృత్యువు 2. ప్రేమ 3. ఆపద, 4. సుఖం, 5. పీడ, 6. పశులాభం, 7. రోగప్రాప్తి, 8. ప్రజావృద్ధి, 9. శత్రువృద్ధిగాన సరిసంఖ్య శుభదాయకమనియు విషమ సంఖ్య అశుభదాయకము అనియు తెలియవలెను.

## 12. జాతివర్గః॥

| | | | |
|---|---|---|---|
| కర్కాటకరాశి | మీనరాశి | వృశ్చికరాశి | బ్రాహ్మణజాతి |
| సింహరాశి | ధనూరాశి | మేష రాశి | క్షత్రియజాతి |
| తులారాశి | మిథునరాశి | కుంభరాశి | వైశ్య జాతి |
| వృషభరాశి | కన్యారాశి | మకర రాశి | శూద్ర జాతి |

ఫలం: శ్లో॥ న దద్యాద్వర్ణ హీనస్య వర్ణశ్రేష్ఠాం తు కన్యకామ్॥

తా॥ వధూవరుల రాశులకవర్గము కలవైయున్న శుభకరం, వరరాశికంటె వధూరాశి అధిక వర్గము కలదైయున్న అశుభకరం, హీనరాశియైయున్న మధ్యమ ఫలము అని తెలియదగియున్నది.

## 13. వేధావర్గః॥

| | | | |
|---|---|---|---|
| అశ్విని – జ్యేష్ఠ, | భరణి – అనూరాధ, | కృత్తిక–విశాఖ | రోహిణి–స్వాతి |
| ఆర్ద్ర – శ్రవణం | పునర్వసు–ఉత్తరాషాఢ | పుష్యమి–పూర్వాషాఢ | ఆశ్లేష–మూల |
| మఖ – రేవతి | పుబ్బ – ఉత్తరాభాద్ర | ఉ.ఫల్గుణి–పూర్వాభాద్ర | హస్త – శతభిషం |

**ఫలం:** ఈ జంట నక్షత్రములు పరస్పర విరోధములు కలవి చిత్త, మృగశిర, ధనిష్ఠ ఈ ద్విపాన్న నక్షత్రములు మూడు అన్యోన్య విరోధములుకలవి గాన ఈ నక్షత్రముల జంటలలో నొక జంట దంపతుల జన్మనక్షత్రద్వయమై యుండెనని దంపతులకు సదా విరోధము సిద్ధమైయుండును.

## 14. పక్షివర్గః॥

1. గరుడపక్షి 2. పింగళపక్షి 3. కాకి 4. కోడి 5. నెమలి ఇవి అయిదు పక్షులు

| | | | |
|---|---|---|---|
| 5 | అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిరకు | – గరుడపక్షి | అధిపతి |
| 5 | ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బకు | – పింగళపక్షి | ,, |
| 6 | ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధకు | – కాకి | ,, |
| 5 | జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి | – కోడి | ,, |
| 6 | ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి | – నెమలి | ,, |

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఒక పక్షియాధిపత్యములో ఉన్న అన్యోన్యము ప్రీతికలవారై యుందురు. ఆ నక్షత్రములు వేరు వేరు పక్షుల ఆధిపత్యములలో ఉన్న నిత్యము కలహము కలవారై యుందురు.

## 15. రజ్జువర్గః॥

అశ్విని, ఆశ్లేష, మఖ, జ్యేష్ఠ, మూల, రేవతి ఈ ఆరు పాదరజ్జు నక్షత్రములు

భరణి, పుష్యమి, పుబ్బ, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాభాద్ర ఈ ఆరు కటిరజ్జు నక్షత్రములు

కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉత్తరాషాఢ, పూర్వాభాద్ర ఈ ఆరు ఉదరరజ్జు నక్షత్రములు.

రోహిణి, ఆర్ద్ర, హస్త, స్వాతి, శ్రవణం, శతభిషం ఈ ఆరు కంఠరజ్జు నక్షత్రములు

మృగశిర, చిత్త, ధనిష్ఠ ఈ మూడు శిరోరజ్జు నక్షత్రములు

**ఫలితం:** శ్లో॥ ఏకరజ్జుర్మృత్యుకరీ భిన్నరజ్జుశ్శుభావహా॥

తా॥ స్త్రీ పురుష నక్షత్రములు, శిరోరజ్జువుయందున్న భర్తను, కంఠరజ్జువుయందున్న భార్యను ఉదర రజ్జువుయందున్న కుమారులను నశింపజేయును. కటిరజ్జువుయందున్న దారిద్ర్యమును పాదరజ్జువుయందున్న వ్యభిచారమును కలుగచేయును అని తాత్పర్యము.

## 16. యోగినీవర్గః॥

1. బ్రాహ్మణీ, 2. కౌమారీ, 3. వారాహీ, 4. సిద్ధా, 5. వైష్ణవీ, 6. మహేంద్రీ, 7. చాముండీ 8.మహేశ్వరీ అను యెనిమిది దిక్శక్తులు కలవు.

| | | | | |
|---|---|---|---|---|
| **బ్రాహ్మణీ** | : తూర్పు – అశ్విని | ఆశ్లేష | అనూరాధ | పూర్వాభాద్ర |
| **కౌమారీ** | : అగ్నేయం – భరణి | మఖ | జ్యేష్ఠ | ఉత్తరాభాద్ర |
| **వారాహీ** | : దక్షిణం – కృత్తిక | పుబ్బ | మూల | రేవతి |
| **సిద్ధా** | : నైఋతి – రోహిణి | ఉత్తర | పూర్వాషాఢ | |
| **వైష్ణవీ** | : పడమర – మృగశిర | హస్త | ఉత్తరాషాఢ | |
| **మహేంద్రీ** | : వాయువ్యం– ఆర్ద్ర | చిత్త | శ్రవణం | |
| **చాముండీ** | : ఉత్తరం – పునర్వసు | స్వాతి | ధనిష్ఠ | |
| **మహేశ్వరీ** | : ఈశాన్యం – పుష్యమి | విశాఖ | శతభిషం | |

**ఫలితం:** వధూవరుల జన్మనక్షత్రములు ఒక శక్తి నక్షత్రములలో యున్నయెడల అన్యోన్య ప్రేమ కలవారై యుందురు. భిన్నశక్తుల నక్షత్రములలో యున్నయెడల పరస్పరము కలహము కలవారై యుందురు.

## 17. లింగవర్గః॥

భరణి, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, చిత్త, స్వాతి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, రేవతి ఈ 14 నక్షత్రములు స్త్రీ లింగములు.

మృగశిర, మూల, శతభిషం ఈ 3 నక్షత్రములు నపుంసక లింగములు.

అశ్విని, కృత్తిక, రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర ఈ పది నక్షత్రములు పుంలింగములు.

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఏకలింగము కలవైయున్న పరస్పరము ప్రేమకలవారై యుందురు. భిన్నలింగము కలవైయున్న పరస్పరము కలహము కలవారై యుందురు.

## 18. భూతవర్గః॥

| | | | |
|---|---|---|---|
| 5 | పృథివీ | – | అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర |
| 6 | జలం | – | ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ |
| 6 | అగ్ని | – | ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ |
| 5 | వాయువు | – | జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం |
| 5 | ఆకాశం | – | ధనిష్ట, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి |

ఫలం: వధూవరుల జన్మనక్షత్రములలో నొకటి జలవర్గములోను, మరియొకటి అగ్నివర్గము లోను చేరిన వధూవరులకు మరణము సంభవించును. మిగిలిన నక్షత్రములు శుభకరంబు లగును.

## 19. చంద్రయోగవర్గః॥

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| తూర్పు | -ఇంద్రుడు | పాడ్యమి-నవమి | అశ్విని | ఆశ్లేష | అనూరాధ | పూర్వాభాద్ర | సూర్యః |
| ఆగ్నేయం | -అగ్ని | విదియ -దశమి | భరణి | మఘ | జ్యేష్ఠ | ఉత్తరాభాద్ర | చంద్రః |
| దక్షిణము | -యముడు | తదియ-ఏకాదశి | కృత్తిక | పుబ్బ | మూల | రేవతి | కుజః |
| నైఋతి | -నిఋతి | చవితి-ద్వాదశి | రోహిణి | ఉత్తర | పూర్వాషాఢ | బుధః | |
| పశ్చిమం | -వరుణుడు | పంచమి-త్రయోదశి | మృగశిర | హస్త | ఉత్తరాషాఢ | గురుః | |
| వాయువ్యం | -వాయువు | షష్ఠి-చతుర్దశి | ఆర్ద్ర | చిత్త | శ్రవణం | శుక్రః | |
| ఉత్తరం | -కుబేరుడు | సప్తమి-పూర్ణిమ | పునర్వసు | స్వాతి | ధనిష్ఠ | శనిః | |
| ఈశాన్యం | - ఈశానుడు | అష్టమి-అమావాస్య | పుష్యమి | విశాఖ | శతభిషం | రాహుః | |

ఫలం: వధూవరుల జన్మనక్షత్రములలో పురుషుని జన్మనక్షత్రము ఏ దిక్కున యున్నదో ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వారికిని, స్త్రీ జన్మనక్షత్రము ఏ దిక్కున యున్నదో, ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వీరికిని, మిత్రత్వమున్న దంపతులకు మిత్రత్వమును, శత్రుత్వమున్న దంపతులకు శత్రుత్వమును, సమత్వమున్న దంపతులకు సమత్వమును ఉండునని తెలియవలెను.

## 20. గోత్రవర్గః॥

| | | | | |
|---|---|---|---|---|
| మరీచి: | అశ్విని | భరణి | కృత్తిక | రోహిణి |
| అత్రిః | మృగశిర | ఆర్ద్ర | పునర్వసు | పుష్యమి |
| వశిష్ఠః | ఆశ్లేష | మఖ | పుబ్బ | ఉత్తర |
| అంగిరాః | హస్త | చిత్త | స్వాతి | విశాఖ |
| పౌలస్త్యః | అనూరాధ | జ్యేష్ఠ | మూల | పూర్వాషాఢ |
| పులహః | ఉత్తరాషాఢ | అభిజిత్ | శ్రవణం | ధనిష్ఠ |
| క్రతుః | శతభిషం | పూర్వాభాద్ర | ఉత్తరాభాద్ర | రేవతి |

అశ్వన్యాది నాలుగు నక్షత్రములు మరీచి గోత్రమునకు చెందియున్నవి. మృగశీర్షాది నాలుగు నక్షత్రములు అత్రిగోత్రమునకు చెందియున్నవి. ఇటులనే పై నక్షత్రముల గోత్రములను కూడా తెలియవలెను.

**ఫలం:** వధూవరుల జన్మనక్షత్రములు ఒక గోత్రమునకు చెందియున్న యెడల వధూవరులు నిత్యము కలహము కలవారై యుందురు. భిన్నగోత్రములకు చెందియున్న యెడల శుభప్రదము.

ఈ పైన వివరింపబడిన వింశతివర్గములు వధూవరుల పొంతనములను గూర్చి ముఖ్యములైనవి. ఈ ఇరువది వర్గముల యందు అనుకూల్యమును చూచి స్త్రీ పురుషులకు దాంపత్యమును సమకూర్చుట ఉత్తమోత్తమము అయియున్నది ఇది దుర్లభము. అదృష్టాయత్తము కూడా అయియున్నది.

మొదటి ఆరువర్గములు వివాహ సమయమున ముఖ్యతరములనియు, మిగిలిన 14 వర్గములు అముఖ్యులైనను అభ్యుచ్చయములుగా కాలజ్ఞులు చెప్పుమన్నారు గాన ఆ ఆరు వర్గములయందు అనుకూల్యమును చూచి దాంపత్యమును నిర్ణయించుట ఉత్తమము.

శ్లో॥ గ్రహమైత్రం ద్విజాతీనాం క్షత్రియాణాం గణస్తథా।
స్త్రీ దీర్ఘంతు వైశ్యానాం శూద్రాణాం యోనిరేవ చ॥ ఇత్యాది

తా॥ ప్రమాణముచే బ్రాహ్మణులు గ్రహమైత్రవర్గమును, క్షత్రియులు గణవర్గమును, వైశ్యులు స్త్రీ దీర్ఘవర్గమును, శూద్రులు యోనివర్గమును నియమితముగా విచారించి స్త్రీ పురుషులకు దాంపత్యమును నిర్ణయించవలెను. ఇతర వర్గములు అప్రధానములు. మిగిలినవి ఎన్ని కలసినచో అంత శుభప్రదములు మరియు దంపతుల చంద్రరాశులు శత్రు షష్ఠాష్టకములు కారాదు.

# నవరత్నములు రంగులు

## అవి కలుగుజేయు ఫలితములు

1. **కెంపు :** మాణిక్యము అని కూడా వ్యవహరించెదరు. ఎరుపు రంగు కలిగి ఉదయ భాస్కరుని వలే ప్రకాశించుచుండును. ఇది ఉత్సాహమును ఆరోగ్యమును ధన లాభమును కలుగజేయును.
2. **ముత్యము :** తెలుపు రంగు కలిగియుండును. ధనలాభమును, ఆరోగ్యమును కలుగజేయును, స్త్రీలు సులభముగా ఆకర్షితులవుతారు. సదా శాంతి స్వభావులుగా నుంటారు.
3. **పుష్యరాగము :** పుష్యరాగములు రెండు రకములు. తెలుపు వర్ణములు కలిగినవి. పుష్యరాగము, బంగారు రంగును, కాంతిని కలిగిన వాటిని కనక పుష్యరాగముగా పిలిచెదరు. వీటిని ధరించుటచే ధనప్రాప్తి, తేజస్సు, సంతాన లాభములు కల్గును.
4. **గోమేధికము :** ఇది గోమూత్రపు రంగును కలిగి యుండును. శాంత స్వభావము, ఉత్సాహము, బాహుబలము, ధైర్యాన్ని కలుగజేయును.
5. **మరకతము (పచ్చ) :** ఇది చిలుక ఆకుపచ్చ రంగులో నుండును. మనో విచారములను తొలగించి ఈప్సితార్థములను నెరవేర్చును. వ్యాపారాభివృద్ధికి, బుద్ధి బలమును పెంపొందించును, నేత్ర రోగములను హరింపచేయును.
6. **వజ్రము :** ఇది మిక్కలి తెల్లగా నుండును. కోణ స్వరూపముగా నుండును. అంటు వ్యాధులను దరికి చేరనీయదు. ధనమును, తేజస్సునూ కలుగజేయును. గృహ కలహములను పోగొట్టును. కళత్ర సౌఖ్యమును కలుగజేయును.
7. **వైఢూర్యము :** పిల్లికన్ను వలె నుండును. ఉత్సాహము, ధనలాభమును కలుగజేస్తాయి. శతృజయము కలుగును. దుష్ట గ్రహ బాధలు తొలగించును.
8. **నీలమణి :** వీటిలో ఇంద్రనీలము మరియు మయూర నీలము అని రెండు రకములు కలవు. ఏల్నాటి శని మరియు శని మహర్దశా దోషములకు నివారణ కలుగ జేయును. బాధలు తొలగించును. ధనమును, గౌరవమును కలుగజేయును. అపమృత్యు దోషములు, భయాందోళనలు నుండి విముక్తి చేయును.
9. **పగడము :** దొండ పండు వంటి ఎరుపు రంగును కలిగి యుండును. కృషి, పట్టుదలకు మార్గము సుగమము చేయును. దుష్టగ్రహముల బాధలు తొలగించును. కార్య జయమును కలుగజేయును.

## సంఖ్యాశాస్త్రము

జ్యోతిష శాస్త్ర ప్రకారము జన్మ నక్షత్రము లేక నామ నక్షత్రము ద్వారా ఫలితములను తెలుసుకొన వచ్చును. కానీ చాలామంది సరియైన జననతేదీ గానీ, ఖచ్చితమైన సమయము తెలియక ఫలితములను తెలుసుకోవా లనే ఉత్సాహవంతు లకు కొంత నిరాశగా ఉన్నది కావున వారి కొరకు జననతేదీ లేక పేరును బట్టి సంఖ్యను కను గొని వాటి రీత్యా ఫలితములు ఆశాజనకముగా నుంటాయి. జైమినీ మహర్షిచే అక్షర వర్ణమాలను బట్టీ సంఖ్యను ఏర్పరచిరి. సూత్రముల ప్రకారము సంఖ్యలను కలుపగా వచ్చెడి సంఖ్యను బట్టీ, దాని ఆధిపత్య గ్రహమును ధరించవలసిన రత్నములను తెలుసుకొనవచ్చును.

## అక్షరమాల పట్టిక

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ | | క | ట | ప | య | = 1 |
| ఆ | ఎ | ఖ | ఠ | ఫ | ర | = 2 |
| ఇ | ఏ | గ | డ | బ | ల | = 3 |
| ఈ | ఐ | ఘ | ఢ | భ | వ | = 4 |
| ఉ | ఒ | ఙ | ణ | మ | శ | = 5 |
| ఊ | ఓ | చ | త | – | ష | = 6 |
| ఋ | ఔ | ఛ | థ | – | స | = 7 |
| ౠ | – | జ | ద | – | హ | = 8 |
| | – | ఝ | ధ | – | క్ష | = 9 |
| – | ం | ా | న | – | – | = 0 |

ఏ అక్షరము కైననూ గణిత విధానములో వర్ణము ననుసరించి దాని విలువ యందు మార్పు కలుగదు. ర రా రీ రు రూ ల విలువ 2 గనే యుండును. ద్విత్వాక్షరములు వచ్చినపుడు చివరి అక్షరమును బట్టి మాత్రమే సంఖ్యను వేయవలెను.

రామ అను పేరు యొక్క సంఖ్యను ఈ క్రింది ఉదాహరణ ద్వారా తెలుసుకొనవచ్చును.

"రా" కు 2 సంఖ్య అగును.

"మ"కు 5 సంఖ్య అగును.

అనగా మొత్తము 2 + 5 = 7

రామ = 7 సంఖ్య అగును.

శ్రీనివాసు అను నామమునకు

2 + 0 + 4 + 7 = 13 = 1 + 3 = 4 సంఖ్య

మహాత్మాగాంధీ

5 + 8 + 5 + 3 + 9 = 30 = 3 + 0 = 3 సంఖ్య పై ఉదాహరణల ద్వారా నామ నక్షత్రమునకు వచ్చు అదృష్ట సంఖ్య తద్వారా పెట్టుకొనవలసిన రత్నములను తెలుసుకొనవచ్చును.

## ప్రయాణమునకు ఆనందాది యోగములు

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని | యోగములు |
|---|---|---|---|---|---|---|---|
| అశ్విని | మృగశిర | ఆశ్లేష | హస్త | అనూరాధ | ఉత్తరాషాఢ | శతభిషం | ఆనందాది - కార్యసిద్ధి |
| భరణి | ఆర్ద్ర | మఘ | చిత్ర | జ్యేష్ఠ | అభిజితు | పూర్వాభాద్ర | కాలదండ కార్యసిద్ధి |
| కృత్తిక | పునర్వసు | పుబ్బ | స్వాతి | మూల | శ్రవణం | ఉత్తరాభాద్ర | ధూమ్ర - సొమ్మునష్టం |
| రోహిణి | పుష్యమి | ఉత్తరఫల్గుణి | విశాఖ | పూర్వాషాఢ | ధనిష్ఠ | రేవతి | ధాత్రీ - కార్యసిద్ధి |
| మృగశిర | ఆశ్లేష | హస్త | అనూరాధ | ఉత్తరాషాఢ | శతభిషం | అశ్విని | సౌమ్య - స్వసౌఖ్యం |
| ఆర్ద్ర | మఘ | చిత్ర | జ్యేష్ఠ | అభిజితు | పూర్వాభాద్ర | భరణి | ధ్వాక్ష - కార్యసిద్ధి |
| పునర్వసు | పుబ్బ | స్వాతి | మూల | శ్రవణం | ఉత్తరాభాద్ర | కృత్తిక | ధ్వజ - కార్యసిద్ధి |
| పుష్యమి | ఉత్తరఫల్గుణి | విశాఖ | పూర్వాషాఢ | ధనిష్ఠ | రేవతి | రోహిణి | శ్రీవత్స - లాభం |
| ఆశ్లేష | హస్త | అనూరాధ | ఉత్తరాషాఢ | శతభిషం | అశ్విని | మృగశిర | వజ్ర - కార్యనాశనం |
| మఘ | చిత్ర | జ్యేష్ఠ | అభిజితు | పూర్వాభాద్ర | భరణి | ఆర్ద్ర | ముద్గర - కలహం |
| పుబ్బ | స్వాతి | మూల | శ్రవణం | ఉత్తరాభాద్ర | కృత్తిక | పునర్వసు | ఛత్ర - స్త్రీలాభం |
| ఉత్తరఫల్గుణి | విశాఖ | పూర్వాషాఢ | ధనిష్ఠ | రేవతి | రోహిణి | పుష్యమి | మిత్ర - సన్మితలాభం |
| హస్త | అనూరాధ | ఉత్తరాషాఢ | శతభిషం | అశ్విని | మృగశిర | ఆశ్లేష | మానస - కార్యలాభం |
| చిత్ర | జ్యేష్ఠ | అభిజితు | పూర్వాభాద్ర | భరణి | ఆర్ద్ర | మఘ | పద్మ - ఐశ్వర్య ప్రదం |
| స్వాతి | మూల | శ్రవణం | ఉత్తరాభాద్ర | కృత్తిక | పునర్వసు | పుబ్బ | లంబ - అపశకునం |
| విశాఖ | పూర్వాషాఢ | ధనిష్ఠ | రేవతి | రోహిణి | పుష్యమి | ఉత్తరఫల్గుణి | ఉత్పాత - ద్రవ్యనాశనం |
| అనూరాధ | ఉత్తరాషాఢ | శతభిషం | అశ్విని | మృగశిర | ఆశ్లేష | హస్త | మృత్యు - ద్రవ్యనాశనం |
| జ్యేష్ఠ | అభిజితు | పూర్వాభాద్ర | భరణి | ఆర్ద్ర | మఘ | చిత్త | కాల - అవమానం |
| మూల | శ్రవణం | ఉత్తరాభాద్ర | కృత్తిక | పునర్వసు | పుబ్బ | స్వాతి | సిద్ధి - కార్యసిద్ధి |
| పూర్వాషాఢ | ధనిష్ఠ | రేవతి | రోహిణి | పుష్యమి | ఉత్తర | విశాఖ | శుభ - కార్యసిద్ధి |
| ఉత్తరాషాఢ | శతభిషం | అశ్విని | మృగశిర | ఆశ్లేష | హస్త | అనూరాధ | అమృత - కార్యసిద్ధి |
| అభిజితు | పూర్వాభాద్ర | భరణి | ఆర్ద్ర | మఖ | చిత్ర | జ్యేష్ఠ | ముసల - ధ్ణుఖం |
| శ్రవణం | ఉత్తరాభాద్ర | కృత్తిక | పునర్వసు | పుబ్బ | స్వాతి | మూల | ముద్గ - చెరుపు కల్గును |
| ధనిష్ఠ | రేవతి | రోహిణి | పుష్యమి | ఉత్తర | విశాఖ | పూర్వాషాఢ | మాతంగ - అశ్వలాభం |
| శతభిషం | అశ్విని | మృగశిర | ఆశ్లేష | హస్త | అనూరాధ | ఉత్తరాషాఢ | రాక్షస - మిత్రలాభం |
| పూర్వాభాద్ర | భరణి | ఆర్ద్ర | మఖ | చిత్ర | జ్యేష్ఠ | అభిజితు | చర - దుర్వార్త శ్రవణం |
| ఉత్తరాభాద్ర | కృత్తిక | పునర్వసు | పుబ్బ | స్వాతి | మూల | శ్రవణం | సిద్ధి - శుభ మిశ్రము |
| రేవతి | రోహిణి | పుబ్బ | ఉత్తరఫల్గుణి | విశాఖ | పూర్వాషాఢ | ధనిష్ఠ | వర్ధమాన శివ, ఉత్తమం |

## శుద్ధి విశేషములు

ప్రవేశే ద్వాదశేశుద్ధి యుద్దే చైకాదశే తథా । ప్రాశనే దశమే శుద్ధిర్న వమే చౌల కర్మణి॥ ఉపనాయాష్ఠమే శుద్ధి ర్వివాహే సప్తమే తథా। నవవస్త్రేచ షట్ఛుద్ధి ప్రయాణేతు పంచమే తథా। విద్యారంభే చతుశ్శుద్ధి ఔషధేచ తృతీయకం। ద్విశుద్ధి ర్నామకరణే లగ్నశుద్ధిస్తు సంగమే ॥ పంచమంతు ప్రయాణేచ ద్వితీయం ధనసంగ్రహే ఇతి ॥

## దివా హోరా చక్రము

(ప్రతి హోరము సూర్యోదయము నుండి మరల సూర్యోదయము వరకు ఒక్కొక్క గంట చొప్పున జరుగును)

| వారం | 6-7 | 7-8 | 8-9 | 9-10 | 10-11 | 11-12 | 12-1 | 1-2 | 2-3 | 3-4 | 4-5 | 5-6 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని |
| సోమ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి |
| మంగ | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర |
| బుధ | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |
| గురు | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ |
| శుక్ర | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| శని | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర |

## రాత్రి హోరాచక్రము

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ |
| సోమ | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| మంగ | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర |
| బుధ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని |
| గురు | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి |
| శుక్ర | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర |
| శని | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | కుజ | శని | గురు | కుజ |

## రాహుకాలం

| | |
|---|---|
| ఆది | సా. 4-30 ల 6-00 |
| సోమ | ఉ. 7-30 ల 9-00 |
| మంగ | మ. 3-00 ల 4-30 |
| బుధ | మ. 12-00 ల 1-30 |
| గురు | మ. 1-30 ల 3-00 |
| శుక్ర | ఉ. 10-30 ల 12-00 |
| శని | ఉ. 9-00 ల 10-30 |

## గుళిక కాలము

| | |
|---|---|
| ఆది | మ. 3-00 ల 4-30 |
| సోమ | మ. 1-30 ల 3-00 |
| మంగ | మ. 12-00 ల 1-30 |
| బుధ | ఉ. 10-30 ల 12-00 |
| గురు | ఉ. 9-00 ల 10-30 |
| శుక్ర | ఉ. 7-50 ల 9-00 |
| శని | ఉ. 6-00 ల 7-30 |

# రవ్యాది నవగ్రహములకు మహార్దశ, అంతర్దశల పట్టిక

| గ్రహము సం.మా.రో | రవి సం.మా.రో | చంద్ర సం.మా.రో | కుజ సం.మా.రో | రాహు సం.మా.రో | గురు సం.మా.రో | శని సం.మా.రో | బుధ సం.మా.రో | కేతు సం.మా.రో | శుక్ర సం.మా.రో | మొత్తం దశా సం॥ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రవి | 0-3-18 | 0-6-0 | 0-4-6 | 0-10-24 | 0-9-18 | 0-11-12 | 0-10-6 | 0-4-6 | 1-0-0 | 6 సం॥ |
| చంద్ర | 0-6-0 | 0-10-0 | 0-7-0 | 1-6-0 | 1-4-0 | 1-7-0 | 1-5-0 | 0-7-0 | 1-8-0 | 10 సం॥ |
| కుజ | 0-4-6 | 0-7-0 | 0-4-27 | 1-0-18 | 0-11-6 | 1-1-9 | 0-11-27 | 0-4-27 | 1-2-0 | 7 సం॥ |
| రాహు | 0-10-24 | 1-6-0 | 1-0-18 | 2-8-12 | 2-4-24 | 2-10-6 | 2-6-18 | 1-0-18 | 3-0-0 | 18 సం॥ |
| గురు | 0-9-18 | 1-4-0 | 0-11-6 | 2-4-24 | 2-1-18 | 2-6-12 | 2-3-6 | 0-11-6 | 2-8-0 | 16 సం॥ |
| శని | 0-11-12 | 1-7-0 | 1-1-9 | 2-10-6 | 2-6-12 | 3-0-3 | 2-8-9 | 1-1-9 | 3-2-0 | 19 సం॥ |
| బుధ | 0-10-6 | 1-5-0 | 0-11-27 | 2-6-18 | 2-3-6 | 2-8-9 | 2-4-27 | 0-11-27 | 2-10-0 | 17 సం॥ |
| కేతు | 0-4-6 | 0-7-0 | 0-4-27 | 1-0-18 | 0-11-6 | 1-1-9 | 0-11-27 | 0-4-27 | 1-2-0 | 7 సం॥ |
| శుక్ర | 1-0-0 | 1-8-0 | 1-2-0 | 3-0-0 | 2-8-0 | 3-2-0 | 2-10-0 | 1-2-0 | 3-4-0 | 20 సం॥ |

# శుభముహూర్తములకు యోగ్యతలను తెలియజేయు పట్టిక

| ముహూర్తములు | తిథులు | వారములు | నక్షత్రములు | లగ్నములు | విశేషములు |
|---|---|---|---|---|---|
| శంకుస్థాపన | 2,3,5,7,10,13,15 | సోమ, గురు, శుక్ర | అశ్విని, రోహిణి,మృగశిర, పునర్వసు, పుష్యమి,ఉత్తరఫల్గుణి, హస్త, చిత్ర,అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి | వృషభం, మిథునం, కన్య, ధనుస్సు, కుంభం, మీనం | చతుర్థ, అష్టమి, శుద్ధి, కర్తరి వినా |
| గృహప్రవేశము | 2,3,5,7,10,11,13,15 | సోమ, బుధ, గురు, శుక్ర | రోహిణి, మృగశిర, ఉత్తరఫల్గుణి, చిత్త, అనూరాధ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి, మరియు పుష్యమి | వృషభం, మిథునం, కన్య, ధనుస్సు, కుంభం, మీనం | ద్వాదశ శుద్ధి |
| గర్భాదానం | 2,3,5,7,10,13 | సోమ, బుధ, గురు,శుక్ర | అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుణి, హస్త, చిత్ర, విశాఖ, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, ఉత్తరాభాధ్ర | మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, కన్య, తుల, ధనుస్సు, మీనం | లగ్నశుద్ధి, పంచ పర్వ వ్రత దినములు కూడవు. |
| అన్నప్రాశన | 2,3,5,7,10,13 | సోమ, బుధ, గురు,శుక్ర | అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుణి, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, ఉత్తరాభాధ్ర, రేవతి | వృషభం, మిథునం, కర్కాటకం, కన్య, ధనుస్సు, మీనం | 10 శుద్ధి, పురుషులకు సరి మాసము స్త్రీలకు బేసి మాసము |
| కేశ ఖండనము | 2,3,5,7,10,13 | సోమ, బుధ, గురు, శుక్ర | అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్ర, స్వాతి, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి | వృషభం, మిథునం, కర్కాటకం, తుల, ధనుస్సు, మీనం | ఉత్తరాయణం పూర్వయామం |
| అక్షరాభ్యాసము | 2,3,5,7,10,13 | సోమ, బుధ, గురు, శుక్ర | అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, శతభిషం, రేవతి | మేషం, కర్కాటకం, తుల, మకరం | 8శుద్ధి,ప్రదోహ,అనాధ్యాయాలు కూడవు. |
| ఉపనయనము | 2,3,5,7,10,13 | సోమ, బుధ, గురు, శుక్ర | అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరఫల్గుణి, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి | వృషభం, మిథునం, కర్కాటకం,కన్య,స్వాతి, ధనుస్సు, మకరం, మీనం | 8 శుద్ధి, ప్రదోహ, అనాధ్యాయములు కూడవు. ఉత్తరాయణం |
| వివాహము | 2,3,5,7,10,11,13 | బుధ, గురు, శుక్ర | అశ్విని, రోహిణి, మృగశిర, ఉత్తరఫల్గుణి, హస్త, అనూరాధ, స్వాతి, మఘ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి | వృషభం, మిథునం, కర్కాటకం, తుల, కన్య, ధనుస్సు, మకరం, మీనం | 7 శుద్ధి |
| కూపారంభము | 2,3,5,7,10,11,13,15 | సోమ, బుధ, గురు, శుక్ర | భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష,పూర్వత్రయం, ఉత్తరత్రయం, హస్త, చిత్త, అనూరాధ, శ్రవణం,శతభిషం | కర్కాటకం, మీనం ఉత్తమం కుంభం, వృషభం మధ్య | ఉత్తర, తూర్పు, పశ్చిమం శుభం |
| ప్రయాణము | 2,3,5,7,10,11,13,15 | సోమ, బుధ, గురు, శుక్ర | అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త,అనూరాధ, మూల,శ్రవణం, ధనిష్ఠ, రేవతి (రోహిణి, ఉత్తర)ఉత్తరాషాఢ, శతభిషం,ఉత్తరాభాద్ర | మేషం,వృషభం,కర్కాటకం, ధనుస్సు, మకరం, మీనం | 5 శుద్ధి |
| దేవతా ప్రతిష్ఠ | 2,3,5,7,10,11, 13 | సోమ, బుధ, గురు, శుక్ర | రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరాత్రయం,చిత్ర, అనూరాధ, ధనిష్ఠ, శతభిషం, రేవతి | వృషభం,మిథునం,సింహం,కన్య, వృషభం, ధనుస్సు, కుంభం, మీనం | 8 శుద్ధి, ఉత్తరాయణం, పూర్వాహ్ణం వృషభం, |

# ధర్మశాస్త్ర విషయములు

అశౌచము జాతము, మృతము అని రెండు విధములు. గర్భము 3,4 మాసములలో నష్టమైతే గర్భస్రావమనియు 5,6 మాసములలో నష్టమైతే గర్భపాతమనియు 7,8,9,10 మాసము లలో జననమనియు శాస్త్రము. గర్భస్రావమైతే తల్లికి 3 దినములు అశౌచము. తండ్రికి స్నానముతో శుద్ధి, గర్భపాతం 5వ మాసమందైతే తల్లి 5 రోజులున్నూ, 6వ మాసమందైతే తల్లికి 6 రోజులున్నూ, తండ్రికి, జ్ఞాతులకును 3 రోజులు పురుడు, పాతమైతే తల్లికి 3 రోజులు పురుడున్నూ పిత్రాది సపిండులకు ఏమియు లేదనియు, కొందరి మతము గలదు. 7వ మాసము లగాయతు ప్రసవమైతే తల్లిదండ్రులకు జ్ఞాతులకు 10 దినములు జాతాశౌచము, క్షత్రియాదులకు 10 రోజులే పురుడు.

శిశువు గర్భమునందు మృతినొంది జన్మించినచో తల్లిదండ్రులకు, జ్ఞాతులకు 10 రోజులును పురుడు–మృతాశాచము లేదు. శిశువు ప్రాణముతో పుట్టి నాభిచ్ఛేదము కాగానే మృతి నొందినయెడల తల్లిదండ్రులకు జ్ఞాతులకు 10 రోజులు పురుడు, స్నానము చేయనక్కర లేదు. శిశువు ప్రాణముతో పుట్టి నాభిచ్ఛేదము కాకుండగ మృతినొందినయెడల తల్లికి 10 రోజులు పురుడు, తండ్రికి జ్ఞాతులకు 3 రోజులు మాత్రమే పురుడు; మృతాశాచము స్నాన మాత్రమున శుద్ధియగును, శిశువు 10 రోజులు లోపున మృతినొందినచో, తరువాత మిగిలిన పురుడు రోజులను పట్టవలసినదే. మృతాశౌచం స్నానముచే శుద్ధియగును.

7 పురుషాంతరంలలోపు జ్ఞాతులకు జననాశౌచముగాని, మృతాశౌచముగాని 10 రోజులు పట్టవలెను. 8వ తరం లగాయతు 14వ తరం వరకు సోదరులని పేరు వీరికి 3 రాత్రులు జననాశౌచము, మరణాశౌచము గలుగును. కుమార్తెయందు ముందుగా దౌహిత్రుడు జన్మించినచో మాతామహ–మాతామహీలకు 3 రోజులు పురుడు.

మృతాశౌచము బ్రాహ్మణులకు 10 దినములు, క్షత్రియులకు 12 దినములు, వైశ్యులకు 15 దినములు, శూద్రులకు 1 మాసం అని అన్ని ధర్మశాస్త్రములందును చెప్పబడి సాంప్రదాయ సిద్ధమైయున్నది. బ్రాహ్మణాది సర్వ వర్ణములకును 10 దినములు అశౌచమును, యుగాంతర ధర్మములనియు నిబంధనకర్తలు వ్యవస్థీకరించిరి. కావున తమ పెద్దల యాచారమే సాంప్రదాయ సిద్ధమనియు తెలుసుకొని, వారి స్వధర్మము నెరిగి యాచరణ చేయుట శ్రేయోదాయకము. యేనాస్యపితరో యాతాః। యేనేయతాః పితామహాః ధర్మస్య తత్త్వం నిహితాం గుహాయాం మహాజనో యేన గతస్సపంథాః।" అను వచనములే ప్రమాణములు.

పురుష, శిశువు దంతములు వచ్చేవరకు మధ్య మృతి చెందినచో తల్లిదండ్రులకు 3 దినములు అశౌచము, జ్ఞాతులకు స్నానముతో శుద్ధియగును. దంతములు వచ్చినది లగాయతూ చూడాకర్మ (కేశఖండనము) అయ్యేవరకు మధ్య మృతినొందిన యెడల తల్లిదండ్రులకు 3 దినములు, జ్ఞాతులకు 1 దినమున్నూ మృతాశౌచము; ఇచ్చట కేశఖండన చేయకపోయినను 3 సంవత్సరముల వరకు పై విధముగా ఎరుగవలెను. 3 సంవత్సరములు దాటిన పిమ్మట ప్రత్యక్షోపనయనము వరకు తల్లిదండ్రులకు జ్ఞాతులకు 3 దినములు అశౌచము. ఈ రోజులు దాటిన పిమ్మట జ్ఞాతులకు స్నానము మాత్రమే. ఉపనయనము కాని పురుషుడు గాని, వివాహముకాని కన్యగాని మృతి నొందినచో పక్షిణీదార్లకు ఎప్పుడు విన్నను స్నానము మాత్రమేసరి. ఉపనయనము అయిన పురుషుడును, వివాహిత అయిన స్త్రీయును మృతినొందినది లగాయతు పక్షిణీదార్లకు పక్షిణి సంక్రమించును. ఉపనయనము అయిన పురుషులు గతించినచో తల్లిదండ్రులకు, జ్ఞాతులకు 10 దినములు మృతశౌచము కలుగును. కన్యక 3 సంవత్సరములలోపుగ మరణించినచో తల్లిదండ్రులకు 3 దినములు అశౌచము, జ్ఞాతులకు స్నానము మాత్రము, 3 సం॥రములు దాటి వివాహలోపుగా మరణిస్తే తల్లిదండ్రులకు, జ్ఞాతులకు 1 రోజు అశౌచము, పక్షిణిదార్లకు స్నానము మాత్రమే.

పక్షిణ్యాశౌచము: మృతి దినము లగాయతు 3 దినములు లోపున ఎప్పుడు విన్నను పక్షిణీదార్లకు త్రిరాత్రములు క్రమముగా శేషించుచు శుద్ధియగును. 3 దినములు దాటిన పిమ్మట 10 రాత్రులలోపుగా వింటే విన్నది లగాయతు 90 ఘుడియలు పక్షిణ్యాశౌచము పట్టవలెను. 90 ఘుడియలు అనగా వినిన పగలు 30 ఘుడియలు, ఈ రాత్రి 30 ఘుడియలు, మరునాటి పగలు 30 ఘుడియలు కలిపి 90 ఘుడియలు అగును. రాత్రి వింటే ఆ రాత్రి 30 ఘుడియలు, మరునాడు పగలు 30 ఘుడియలు, రాత్రి 30 ఘుడియలు మొత్తము 90 ఘుడియలు అగును.

పక్షిణ్యాశౌచ విషయములలో ఆచారభేదములు గన్పించుచున్నవి. 3 దినములలోపున సన్నిధానమందు ఉన్నవారికే 3 దినములు అనియు, లేకుంటే 90 ఘుడియలు అనియు, పక్షిణీ రోజులు దాటిన తర్వాత 10 రోజులలోపున వింటే స్నానము మాత్రమనియు, కొందరి ఆచారముగలదు. మరికొందరు 3 దినములు దాటిన తర్వాత 1 రాత్రింబగలాశౌచము (60 ఘుడియలు) అనియు ఆచరింతురు. ఎట్లునన్నను వారి వారి ప్రాంతీయాచారమునుబట్టి ఆచరించ వలయుననియు మా అభిప్రాయము.

త్రిరాత్రాశౌచముగాని, దశరాత్రాశౌచముగాని సపిండీకరణము అయిన తర్వాత వింటే స్నానముతో శుద్ధియగును. పక్షిణ్యాశౌచము, దశరాత్రములు పిమ్మట వింటే స్నానముతో శుద్ధి యగును. పక్షిణ్యాశౌచనిర్ణయమందు సమీపము లేక వార్తను తెలుసుకొన్న వాటిని బట్టి ఆచరించవలెను.

అనేకాశౌచంలు కలియుటలో ఏక జాతీయములగు అశౌచంలు కలిసినచో అనగా ముందుగా వినిన అశౌచంలో దరిమిలావిన్న అశౌచం కలిసిపోవును. మొదటవిన్న అశౌచముతోనే శుద్ధియగును. తరువాత విన్నవన్నియు మొదటి వానితో అంతరించిపోవును. అట్లే త్రిరాత్రిజాతా శౌచముతో దశరాత్రజాతాశౌచము కలిసినను, దశరాత్రాశౌచముతోనే శుద్ధియగును. "గురుణాలఘు శుద్ధ్యతి"అని శాస్త్రము, త్రిరాత్రమృతాశౌచంన దశరాత్రమృతాశౌచము కలిసినను ముందేదివిన్నను, దశరాత్రమృతాశౌచముతోనే శుద్ధియగును. దశరాత్రమృతాశౌచము కలసినను ముందేదివిన్నను, దశరాత్రమృతాశౌచముతోనే శుద్ధియగును. దశరాత్ర జాతమున్నూ, త్రిరాత్ర మృతాశౌచమున్నూ ముందుగ ఏది విన్నను దశరాత్రజాతముతోనే శుద్ధి. మృతాశౌచమునకు స్నానము చేత శుద్ధి యగును. త్రిరాత్ర మృతాశౌచము పట్టుచుండగా దశరాత్రజాతాశౌచం సంభవించినచో స్నానము చేసి దశరాత్ర జాతా శౌచము హెచ్చు రోజులతో గలదియగుచో మృతాశౌచమును శుద్ధి చేసుకొని మిగిలిన జాతాశౌచమును పట్టవలెను.

జాతా శౌచముగాని, మృతాశౌచంగాని పట్టుచుండగా సజాతీయులగు అశౌచం మరియొకటిగాని కొన్ని గాని 10వ దినమున సూర్యాస్తయములోపుగా తెలిసినచో పూర్వాశౌచము (ముందు పట్టుచున్నదాని)తోనే రోజులు హెచ్చు నిమిత్తము లేకుండా శుద్ధియగును.

**శ్లో॥ పూర్ణాశౌచే రాత్రి శేషే పూర్ణా శౌచాంతరం విశేత్ పూర్వాధూర్ధ్వం ద్విరాత్రం స్యాద్యామశేషే త్రిరాత్రకం**

సంపూర్ణ జాతాశౌచందుగాని, సంపూర్ణ మృతాశౌచమునందుగాని సజాతీయ దశరాత్ర అశౌచములు 10వ దినమున రాత్రి మొదటి 2 జాములలో దశరాత్రాశౌచము తెలిసినచో పూర్వాశౌచముతో శుద్ధియగును, 3వ ఝామున తెలిసినచో 2 రోజులు 4వ జామున తెలిసినచో 3 రోజులు ఉత్తరాశౌచమును పట్టవలెను. త్రిర్రాత్రా శౌచము కల్గినచో పూర్వాశౌచముతోనే శుద్ధియగును. త్రిరాత్రాశౌచములో త్రిరాత్రాశౌచమైననూ పూర్వాశౌచముతోనే శుద్ధియగును. రెండు–మూడు రోజులు పట్టవలసిన అవసరం లేదు.

**పక్షిణీదార్లు :** పినతల్లులు, పెదతల్లులు, మేనమామ, మేనత్త, వారి సంతతి, తల్లితండ్రి, తల్లి తల్లి, పినతండ్రి, పెదతండ్రి, వీరి సంతతి, పురుషులకు జనక తల్లిదండ్రులు, దత్తుడు, అక్కచెల్లెండ్రు వారి భర్తలు, భార్య సోదరుడును, అత్తమామలు పోయినచో 3 రోజులు పక్షిణి పట్టవలెను. స్త్రీకి సవతి తల్లి, సవతి సోదరి సోదరులకు పక్షిణి పట్టుట కొంత ఆచారమున్నది. పోయిన 3 రోజులలోపున తెలిసినచో 4వ నాడు శుద్ధి, 4 నుండి 10 రోజుల లోపున తెలిసినచో 1 పగలు, 1 రాత్రి (90 ఘ) పక్షిణి పట్టవలెను. ఒక మైలలో మరొక పురుడు వచ్చిన మైలయే పట్టవలయును. పురిటిలో పురుడు, మైలలో మైల కలసినచో మొదటిదానితోనే శుద్ధియగును.

శ్లో॥ మాతృష్వసృ సుతా పుత్రౌ పితృష్వసృ సుతస్త్రియౌ॥ స్వసా పితృవ్య పుత్రీచ స్వస్రపత్రీ పితృష్వసా॥
భ్రాతృ పుత్రీచ దౌహిత్రీ పౌత్రీ తత్ర్పతి యోగినౌ॥ స్త్రీ పుంసౌచ క్వచి త్ర్పేతే పక్షిణ్యా శౌచినౌ మిథ్థః॥

పెద్ద తల్లియొక్క పుత్రీ పుత్రులును పినతల్లి యొక్క పుత్రీ పుత్రులును ఒకరి కొకరు ప్రతి యోగినులగుదురు. మేనత్త యొక్క పుత్రీ పుత్రులును మేనమామ యొక్క పుత్రీ పుత్రులును ఒకరికొకరు ప్రతియోగినులు. చెల్లిలికి అక్క, అన్న అక్కకు చెల్లెలు తమ్ముడు ప్రతియోగినులు. పినతండ్రి కూతురికి పెద తండ్రి పుత్రీ పుత్రులు ప్రతియోగినులు. మేనకోడలికి పినతల్లి మేనమామ వీర ప్రతియోగులు. మేనత్తకు మేనల్లుడు మేనకోడలు వీరు ప్రతియోగునులు. భ్రాతృ పుత్రికకు మేనత్త, పినతండ్రి పెద తండ్రులు ప్రతి యోగినులు. దౌహిత్రురాలికి తల్లి తల్లి తల్లి తండ్రి ప్రతి యోగినులు. మనుమరాలికి తండ్రి తల్లి తాత వీరు ప్రతియోగినులగుదురు. వీరలు మరణించినపుడు పరస్పరము పక్షిణ్యాశౌచము కలదు.

సూచన : వివాహిత స్త్రీలకు పక్షిణ్యాశౌచము లేదని కొన్ని ప్రాంతములలో పాటించుట లేదు. కానీ అంతకు ముందు వ్రాసిన ప్రమాణములు చూపించుచున్నారు. కానీ అంతకు ముందు వ్రాసిన ధర్మశాస్త్ర గ్రంథములందు పైవిషయములను శాస్త్రకారులు వక్కాణించి చెప్పుటచే వివాహిత స్త్రీలు పెద తండ్రి, పినతండ్రి, మేనమామ, మేనత్త వీరి సంతానము మరియు అక్క, అన్న, చెల్లి వీరి సంతానమునకు వయిఉ వివరముగా పైనుదహరించిన వారికి పక్షిణీ పట్టుటే శాస్త్రీయమని తోచుచున్నది. కావున విజ్ఞులు ఇందలి విషయములను పూర్తిగా క్షీర నీర న్యాయముగా గ్రహించ గలరని భావించుచున్నాను.


**పక్షిణీదార్లు కానివారు :** స్త్రీలకు పినతండ్రి పెదతండ్రి భార్యలు, భర్తకు సోదరుని కుమార్తెలు, అన్నదమ్ముల భార్యలు, అప్పచెల్లెండ్ర భర్తలు, మేనమామ భార్యలు – వీరికి పక్షిణి లేదు. మరియు దత్తునికి జనకతల్లి దండ్రులు మాత్రము, జనకతల్లిదండ్రులకు, దత్త కుమారుడు వీరికి మూడు పురుషాంతరములు వరకు – వీరికి పక్షిణికలదు. ఇట్లే సవతితల్లి, సవతి సోదరి సోదరులు – వీర్లకును పక్షిణి ఆచరించుట కలదు.

**నెలపురుడు :** పుత్రసంతానము గలిగినది లగాయతు 30 దినములు, పుత్రికాసంతానము కలిగినది లగాయతు 40 దినములు నెలపురుడు ఆచారసిద్ధము.

భార్య ప్రసవించిన స్వీయజాతమందు జ్ఞాతి సంబంధమగు ఏ అశౌచము వచ్చినను స్వీయ జాతముతోనే శుద్ధియగును. జ్ఞాతి సంబంధమగు జాతాశౌచ – మృతాశౌచములను పట్టు చుండగా తనకు సంతానము గలిగినచో స్వీయజాతము నాచరించి ఇతర జాత మృతములను వదలివేయవలెను. స్వీయజాతము వచ్చినప్పుడు తల్లిదండ్రుల మృతాశౌచము వచ్చినయెడల తల్లిదండ్రుల మృతాశౌచమే నిలబడును.

## మృతి చక్రము ఉపయోగించు విధానం

సూర్యుదున్న నక్షత్రము లగాయతూ మృత నక్షత్రము వరకు అభిజిత్తుతో కలిపి ఈశాన్యము వెలుపల నుంచి మూడు నక్షత్రములు లోపలి గడి నుంచి బయటకు నాల్గు నక్షత్రములు ఇటుల లెక్కించవలెను. అనగా విదిక్కులయిన ఆగ్నేయ నైఋతి వాయువ్య ఈశాన్యములందు మూడు నక్షత్రములు దిక్కులయిన తూర్పు, దక్షిణ, పడ్మర, ఉత్తర దిక్కులయందు నాల్గు నక్షత్రములు వేయవలయును. చక్రం మధ్యలో గడిలో నుండి 45 రోజులు తరువాత గడిలో ఉన్న 1 నెల తరువాత అయిన 15 రోజులు గృహమును విడువవలెను. తర్వాత వెలుపల యందయినచో దోషము లేదు. వెలుపల ఉన్నచో ఆయా దిక్కులయందున్న వారికి దోషమని చెప్పబడెను.




## అశౌచము - సంవత్సర సూతకము

తల్లిదండ్రులకు 1 సం॥ తాను కర్మచేసినచో సవతి తల్లికి 6 మా. భార్యకు 3 మా. కుమారులు సోదరుల పెదతండ్రి, పినతండ్రి ఇతర సగోత్రులకు తాను కర్త అయినచో 1 మాసం 15 రోజులు సంవత్సర సూతకము. శాస్త్ర భేదమున తండ్రికి 1 సం॥ తల్లికి 6 మా. సంవత్సర సూతకములు. భార్య ప్రసవించిన 10 రోజుల లోపున ఇతరుల యొక్క ఏ అశౌచము పట్టనక్కరలేదు. తనకు సంతతి కలుగగా తల్లిదండ్రులు మరణించిన మృతాశౌచమే ముఖ్యము.

## సూతకాదులలో ప్రారంభ నిర్ణయము

**శ్లో॥ రాత్రికాలం త్రిభాగంస్యాత్ ద్వౌభాగౌ పూర్వవాసరే।**

**శేషం పరదినం ప్రోక్తం స్థాలీపాకే ఋతే మృతౌ॥**

స్త్రీలు రజస్వల అయినపుడు, బహిష్టులయినపుడు, ప్రసవించినపుడు, మృతాశౌచము (మైల) వచ్చినప్పుడు స్థాలీపాకమందు మాత్రమే రాత్రి ప్రమాణమును 3 భాగములు చేసి, అందు మొదటి రెండు భాగములలో అయినచో పూర్వ దినమ నియు, మూడవ భాగములో అయినచో మరుసటి దినమనియు నిర్ణయింప వలెను.

## మరణమునకు దుష్ట నక్షత్రములు

ఆది, సోమ, మంగళ వారములు దోషములు. మృగశిర, చిత్తలకు 3 మాసములు, కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉత్తరాషాఢలకు 4 మాసములు, రోహిణి, మఘ, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతులకు 6 మాసములు గృహమును విడువవలెను.

## తర్పణ క్రమము

**ఆదౌ పితా తథా మాతా సాపత్నీ జననీ తథా! మాతామహా స్సపత్నీకా : ఆత్మ పత్న్యస్సనంతరం। సుతభ్రాతృ పితృవ్యాశ్చ మాతులా స్సహ భార్య కాః- దుహితా భగినీ చైవదౌహిత్రో భాగినేయకః। పితృష్వసా మాతృష్వసా జామాతా భావుక స్స్నుషా। శ్వసుర శ్స్యాలకశ్చైవ స్వామినోగురురిక్థినః। ఇత్యతే పితర స్థిర్దే తర్పణేచ మహాలయే ॥**

నిత్య తర్పణ మందును, తీర్థ మహాలయాదుల యందును ముందు తల్లిదండ్రులు, సవతి తల్లియు, మాతామహ మాతృ పితామహ ప్రపితామహులు వారి భార్యలు, తన భార్యలు, కుమారుడు, సోదరులు, పిన తండ్రి - పెదతండ్రులు మేనమామయు, కుమార్తెయు, తోబుట్టువు నూ, మనుమడు, మేనల్లుడు, మేనత్తలును, పిన తల్లి - పెద తల్లులు, తోబుట్టువు భర్తలను, భార్య సోదరుడు, అత్తమామలు, ఆచార్యుడు, గురువు, ప్రభువు, స్నేహితుడు ఈ క్రమముగా తర్పణమాచరింపవలెను. ఇందు విశేషమేమనగా మాతా మహాదులలో మాతా మహ్యాదులను కలుపకుండా విడివిడిగా మాతా మహాదులకు తర్పణము చేయుటయు, మిగిలిన వారిని, భార్యలు పోయిన వారికి సపత్నీకం అనియు, భర్తలు పోయిన వారికి సభర్తృకాం అనియు,పుత్రులు పోయిన వారికి సపుత్రకం-సపుత్రకాం అనియు, గోత్రమును చేర్చియు తర్పణము చేయుట ప్రశస్త్యము. సవతి తల్లికి వలెనే సాపత్న్య సోదరులకున్నూ తర్పణము చేయవలెను.

## వ్యవసాయ ముహూర్తములు

**విత్తనములు చల్లుటకు :** అశ్విని, హస్త, పుష్యమి, చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, రోహిణి, ఉత్తరాత్రయము, స్వాతి, మూల, శ్రవణ, ధనిష్ఠ, శతభిష నక్షత్రముల యందును మంగళ, బుధ, గురు, శుక్రవారములు మరియు ఏ విత్తనములు జల్లనో తత్సంబంధ గ్రహ వారాధిపతి వారములు శుభప్రదములు.

**శనగ,గోధుమ,కంది విత్తనములు చల్లుటకు:** మూల, ఉత్తరాత్రయము, శ్రవణం, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి,రోహిణి, అనూరాధ, స్వాతి, నక్షత్రములయందును. కర్కాటక, ధనుస్సు, తుల, వృషభం, సింహం, వృశ్చిక, కుంభ లగ్నములయందును బుధ, గురు, శుక్రవారములు శుభప్రదములు.

**అరటి, మామిడి చెట్లు వేయుటకు :** పుష్యమి, ఉత్తరాభాద్ర, మఘ, అశ్విని, రేవతి, అనూరాధ, ఉత్తర నక్షత్రములయందును మేషం, వృశ్చికం, వృషభం, కన్య లగ్నముల యందును 3, 5, 8, 10, 13, 15తిథుల యందును, బుధ, గురు, శుక్ర వారములు శుభప్రదములు.

**కొబ్బరి మొ॥లగు తోటలు వేయుటకు :** పుష్యమి, అశ్విని, హస్త, మృగశిర, అనూరాధ, మూల నక్షత్రముల యందు ఖర్జూర, పోక,వుశిరిక, నారికేళాది వృక్షముల తోటలు వేయుటకు శుభము.

**ఉల్లినారు పాతుటకు :** రేవతి, అశ్విని, అనూరాధ, స్వాతి, శతభిష, పునర్వసు, జ్యేష్ఠ, శ్రవణం, పుష్యమి, మూల, హస్త, ఉత్తరఫల్గుణి, మృగశిర నక్షత్రముల యందును ఆది, సోమ, గురువారముల యందును, 5, 10, 15 తిథులయందును, మకర, మీన, వృశ్చిక, ధను, కుంభ, సింహ లగ్నముల యందును ఉల్లినారు పాతుటకు శుభప్రదము.

**పొగాకుతోట వేయుటకు :** మృగశిర, పుష్యమి, ఆర్ద్ర, అశ్విని, భరణి, స్వాతి, నక్షత్రముల యందును, ఆది, మంగళ, గురు వారముల యందును పొగాకుతోట వేయుట శుభప్రదము.

**సకల ఫల వృక్షములకు :** రేవతి, ఉత్తరాత్రయము, రోహిణి, పుష్యమి, హస్త, పునర్వసు, మూల, స్వాతి, శతభిష, అశ్విని నక్షత్రముల యందును బుధ, గురు, సోమ వారములయందును కన్య, కర్కాటక, మిథునం, వృషభం, మీనం, మకర రాసుల యందును, దుక్కి దున్నుటకు, విత్తనములు నాటుటకు, సమస్త ఫల వృక్షములను వేయుటకు శుభప్రదము.

**కొత్త ధాన్యము తెచ్చుటకు :** చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, అశ్విని, పుష్యమి, హస్త నక్షత్రముల యందును. సోమ, గురు, శుక్ర వారముల యందును చంద్రతారా బలయుక్తమగు దినమున కొత్త ధాన్యము పొలము నుండి గృహమునకు తెచ్చుట శుభప్రదము.

**కొత్త భూమిలో కృషికి ప్రవేశించుట :** అనూరాధ, హస్తా, చిత్త, స్వాతి, రోహిణి, ధనిష్ఠ, మకర, అశ్విని, ఉత్తరాత్రయము, రేవతి, మూల నక్షత్రములయందును, ఆది, మంగళ, బుధ, శుక్ర వారముల యందును కృషి భూమి యందు ప్రవేశించుటకు శుభప్రదము.

**ఏరువాక :** విశాఖ, హస్త, మృగశిర, మఘ, పునర్వసు, రోహిణి, అశ్విని, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాత్రయము, రేవతి, స్వాతి, అనూరాధ, పుష్యమి నక్షత్రములయందును ఆది, మంగళ, గురు వారముల యందును, వృషభం, మీనం, మిథునం, కన్య, ధనుస్సు, వృశ్చిక, లగ్నములయందును దుక్కి దున్నుటకు శుభప్రదము.